విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 10 జులై 2025 8 పేజీలు

విజయవాడ లెనిన్‌సెంటర్‌లో నిరసన చేస్తున్న వామపక్షాల నాయకులు

సార్వత్రిక సమ్మె సక్సెస్

గుంటూరులోని భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు

విజయవాడ వన్‌టౌన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

- హక్కులను కాపాడుకునేందుకు రోడ్డెక్కిన కార్మికులు
- నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి
- మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు
- దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోసిపెడుతున్న మోదీ
- సీహెచ్ కోటేశ్వరరావు

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల్లో బుధవారం తెల్లవారుజామున నుంచి నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. మున్సిపల్ కార్మికుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. నరేంద్ర మోదీ తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికులు ఎంతగానో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నరేంద్ర మోదీ జీవోల రూపంలో హరిస్తున్నారని, వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర-విజయవాడ: దేశంలో కార్మిక హక్కులను హరిస్తూ మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు వివిధ రంగాల్లో ఉన్న కార్మికులు రోడ్డెక్కి పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. మేము సైతమంటూ వ్యవసాయ

కార్మికులు కూడా ఎర్రజెండాలు చేత పట్టుకుని కార్మికుల హక్కులను పరిరక్షించాలని ప్రదర్శనలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సార్వత్రిక సమ్మెను పురస్కరించుకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన -మిగతా 2 లో ...

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాకు అరుదైన గౌరవం

గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా పురస్కారం..

విశాలాంధ్ర-విజయవాడ: ఎక్కడ విధులు నిర్వర్తించినా, ఏ హెూదాలో ఉన్నా జనం నాడి పట్టి వారి బాగోగుల కోసం పరితపించే వ్యక్తిగా ఐఏఎస్ అధికారి డా. జి.లక్ష్మీశాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా, జిల్లా రెడ్‌క్రాస్ శాఖ అధ్యక్షులుగా సేవలందిస్తున్న ఆయనకు తాజాగా మరో పురస్కారం లభించింది. రెడ్‌క్రాస్‌కు నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదులో విశేష ప్రతిభ కనబరచడమే కాకుండా.. సామాజిక సేవలో చేసిన కృషికి గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వార్షిక సమావేశంలో అవార్డు అందుకున్నారు. వెల్ డన్.. కీప్ ఇట్ అప్ అంటూ లక్ష్మీశను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పార్వతీపురం ఐటీడీఏ పీవోగా వినూత్నంగా ప్రెగ్నెంట్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటుకు శ్రీకారంచుట్టింది మొదలు ఆపై ఎక్కడ పనిచేసినా విధి నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించారు లక్ష్మీశ. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ఎన్‌టీఆర్ జిల్లాలోనూ రెడ్‌క్రాస్ ద్వారా పెద్దఎత్తున కార్యక్రమాలకు సారథ్యం వహిస్తున్నారు. నవ్య రాజధానికి గేట్‌వే అయిన విజయవాడలో ఎప్పటికప్పుడు భారీ కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఇలా వివిధ కార్యక్రమాల్లో జిల్లా రెడ్‌క్రాస్ యూనిట్ ముందుంటోంది. పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడాలేని విధంగా ఆవిష్కరించిన వినూత్న పీ4 విధానం అమల్లోనూ రెడ్‌క్రాస్ ఓ గొప్ప అడుగుతో అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఏకంగా ఒక సచివాలయం పరిధిలోని మొత్తం 278 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా వ్యవహరించేందుకు తాజాగా ముందుకొచ్చింది.

ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది:

గౌరవ గవర్నర్ నుంచి అవార్డు స్వీకరించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని.. ఈ విజయం స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా సామాజిక సేవలో జిల్లాకు మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తానని.. అదేవిధంగా స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు టీమ్ ఎన్‌టీఆర్‌తో కలిసి ముందుకు వెళ్తానని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు, ట్రెజరర్ పి.రామ చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె సక్సెస్

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి గుత్త కుబేరులకు మోదీ దోచిపెడుతున్నాడని విమర్శించారు. ఈ దుష్పాలన విధానాలతో కార్మికులను, కర్షకులను, గ్రామీణ పేదలను , ఉద్యోగులను కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఆశా, అంగన్‌వాడీ తదితర కార్మికుల హక్కులను హరిస్తూ దేశాన్ని తిరోగమన దిశగా మోదీ నడిపిస్తున్నాడని ఆరోపించారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు పరుస్తూ ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని కూనీ చేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, మహిళా సంఘాల నాయకులు యస్ కోటేశ్వరరావు, బాలస్వామి , పర్శియ్య, పి వీరాస్వామి, నందియ్య, దేవమ్మ, గోవర్ధన, జన్నీ కుమారి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కదంతొక్కిన కార్మిక లోకం

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన జాతీయ సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది.ఈ సందర్భంగా బుధవారం విజయవాడలో రథం సెంటర్ నుండి లెనిన్ సెంటర్ వరకు భారీ కార్మిక ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర నాథ్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, రైతు సంఘాల కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘాల నాయకులు కేశవరావు,యలమందరావు, వైయస్ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.గౌతమ్ రెడ్డి,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్య క్షులు పి ప్రసాదు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కే సుధీర్‌బాబు, సీపీఐ విజయవాడ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావులతో పాటు వేలాదిమంది సంఘటిత, అసంఘటిత కార్మికులు ఉద్యోగులు రైతులు కష్టజీవులు వ్యవసాయ కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లెనిన్ సెంటర్లో జరిగిన సభకు ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలే సాంబశివరావు, సిఐటియు ఉపాధ్యక్షులు దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగిస్తూ కార్పొరేట్ వర్గాల కొమ్ముకాస్తుందని కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి వేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని అందులో భాగమే 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఇందు వల్ల కార్మిక వర్గం అనేక హక్కులను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం వెంకటసుబ్బయ్య, పి.ప్రసాద్, ఎబిఐఎ నాయకులు శ్రీనివాస్‌రావు, రవికుమార్, సుధీర్, రామకృష్ణ, జాస్తి కిషోర్, వివిధ కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో నాలుగు లేబర్ కోడ్స్‌లు తేవడం వల్ల కార్మిక వర్గానికి అనేక హక్కులు అంటే 29 చట్టాలు రద్దు కావడతాయని అందులో భాగంగా 8 గంటల పనిని 10 గంటలు చేస్తూ ప్రభుత్వాలు నిర్ణయిస్తున్నాయని మహిళలకు రాత్రి వేళల్లో పనిచేయాలని నిబంధనలు వస్తున్నాయని తెలిపారు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా అక్కడ తొలగించిన 4500 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎన్ పి ఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయాలని లేబర్ వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధరించాలని వలసకార్మికులను గుర్తించే వారికి న్యాయం చేయాలని గిగ్ కార్మికులకు ఎలాంటి చట్టాలు హక్కులు లేవని వారికి రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు మాట్లాడుతూ భారత దేశంలో మోడీ ప్రభుత్వం కార్మికులకు రైతులకు నష్టం చేస్తుందని ఇందువల్ల ఈ సమ్మె జరుగుతుం దని కార్మికులు, రైతులు,కష్టజీవులు ఐక్యంగా ఉన్నప్పుడే ఇటువంటి దుర్మార్గమైనటువంటి ప్రభుత్వాలను ఎండగటగల మని నేడు స్వామినాథన్ కమిటీ సిఫారసులు కనుగుణంగా వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించాలి.కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొట్టు రమణ,శైలజ, శ్రీరామచంద్రమూర్తి, చీపల్లి సత్యనారా యణ, వేముల రాంబాబు, బసవయ్య, పవన్, తిరుపతయ్య, కంచర నాగేశ్వరరావు,చల్లా వెంకటరమణ,రామస్వామి, కోటేశ్వరరావు, జేమ్స్, బుద్దిరాజా, రంగనాయకులు అలాగే సిఐటియు నాయకులు ఏ వెంకటేశ్వరరావు,దుర్గారావు, శ్రీనివాసరావు ఐ ఎఫ్ టి యు నాయకులు వైఎస్ఆర్‌టీయు నాయకులు ఏఐటియుటిసి నాయకులు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుంటూరులో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సార్వత్రిక సమ్మె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు గొడ్డలి పెట్టని, రానున్న రోజుల్లో కార్మికులు, కర్షకులు ఐక్యంగా మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా గుంటూరు నగరంలో కార్మికులు, ఉద్యోగ సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి మొదలైనటువంటి ర్యాలీ బి.ఆర్ స్టేడియం వరకు కొనసాగింది. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, రైతాంగ వ్యతిరేక 3 నల్ల చట్టాలను రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మిక వ్యవస్థను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినదించడం జరిగింది. బి.ఆర్ స్టేడియం వద్ద నిర్వహించిన సభకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, సిఐటియు నగర కార్యదర్శి కే.శ్రీనివాసు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, బ్యాంక్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిషోర్, భాష, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి,ఏఐటియుసి నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, గౌరవ అధ్యక్షులు సురేష్ బాబు, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కురాకుల రాంప్రసాద్, మంగ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బాబర్, వీధి విక్రయిదారుల సంఘం నాయకులు ధూపాటి వెంకటరత్నం, కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాయల రామారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, రైతు సంఘం నాయకులు పచ్చల శివాజీ, జగన్నాథం, విశాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలో ...

విశాలాంధ్ర-నరసరావుపేట : దేశవ్యాప్త సార్వ త్రిక

సమ్మెలో భాగంగా పల్నాడు జిల్లా నరసరావు పేటలో కార్మిక సంఘాలు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి, గాంధీ పార్క్ వద్ద సభ నిర్వహించారు. ఈ సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోదీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల్ని విడనాడాలని దేశ సంపదని ఆదాని అంబానీలకు తాకట్టుపెట్టి విధానానికి చెక్కు పెట్టాలని అదేవిధంగా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సభలో అనేకమంది కార్మిక సంఘ నాయకులు మాట్లాడటం జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆఫీసు నుండి ఆర్డీవో కార్యాలయం మరియు గాంధీ పార్క్ వరకు ర్యాలీగా నిర్వహించి సావిత్రి సమ్మెని విజయవంతం చేసిన ప్రతి కార్మికుడికి ఏఐటియుసి మరియు కార్మిక సంఘాల పక్షాన విప్లవ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, ఏరియా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ సత్య నారాయణ రాజు, సిపిఐ మండల కార్యదర్శి రొడ్డ అంజిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె చిన్న జాను సైదా, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, శాంసంగ్, మస్తాన్, వందనం సూర్య నారాయణ రెడ్డి, రాంబాబు, దీనమ్మ, అరుణ్ బాబు, యాకోబు, చంద్రపాల్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల పిచ్చి రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు సమ్మెకు నాయకత్వం వహించారు.

లెనిన్ సెంటర్‌పై మాధవ్ వ్యాఖ్యలు అర్ధరహితం

- నగర ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే తోలు తీస్తాం..

-మాధవ్‌పై మండిపడ్డ సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ లెనిన్‌సెంటర్‌పై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అర్థరహితమైన అనుచిత వ్యాఖ్యలతో నగర ప్రజలను గందరగోళం సృష్టించాలని ప్రయత్నిస్తే సహించబోరని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తీవ్రంగా మండిపడ్డారు. లెనిన్‌సెంటర్ పేరు మార్చాలని ప్రకటించటం తిరోగమన ఆలోచన విధానాలకు తార్కాణమని పేర్కొన్నారు. నగర ప్రథమ మేయర్ టి వెంకటేశ్వరరావు దార్శనికతతో నగర పెద్దలు చుక్కపల్లి పిచ్చయ్య సారథ్యంలో నాటి కమ్యూనిస్టు నాయకులు కాకర్లపూడి సుబ్బరాజు నాయకత్వంలో లెనిన్ విగ్రహ ప్రతిష్టాపన నగర కార్పొరేషన్ అనుమతితో ఏర్పాటు చేయటం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి 40 సంవత్సరాలుగా లెనిన్ సెంటర్‌గా పిలువబడుతూ ఉండటం నగర ప్రజలకు సుపరిచితమని అన్నారు. నగర విశిష్ట, రాజకీయ నేపధ్యం తెలియని మాధవ్ నగర ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా పెద్దల అభిప్రాయాలకు విరుద్ధంగా లెనిన్ సెంటర్ పేరు మార్చమని ప్రకటించడం దుస్సాహసమని తీవ్రంగా ఖండించారు. నగరంలో బీసెంట్ రోడ్‌కి అన్నీబెసెంట్ పేరు పెట్ట డం జరిగిందని, భారతదేశంలో అమెరికా రష్యా ఇంగ్లాండ్ దక్షిణాఫ్రికా లాంటి దేశాలలో పెట్టుబడిదారీ దేశాలలో మహాత్మా గాంధీ ఇందిరా గాంధీ కార్ల మార్క్స్ లెనిన్ మహాసేయుల విగ్రహాలను పెట్టి గౌరవించినటువంటి సంస్కారం ప్రపంచానికి ఉందన్నారు. మహాత్మా గాంధీని హతమార్చిన సంస్కారంలేని గాడ్సే వారసులని అన్నారు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు నిలయమైన నగరంలో లెనిన్ సెంటర్ పేరు మార్చాలని ప్రకటించడం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తోందని తెలిపారు. తక్షణమే మాధవ్ నగర ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనియెడల తోలు తీయాల్సి పరిస్థితి వస్తోందని దోనేపూడి శంకర్ హెచ్చరించారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలు లక్ష్యం

- పాపులర్ షూ మార్ట్ ఎండి చుక్కపల్లి అరుణ్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలో లక్ష్యంగా ముందుకు సాగాలని పాపులర్ షూ మార్ట్ ఎండి చుక్కపల్లి అరుణ్ కుమార్ తెలిపారు. ఈనెల 12 13 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలని చెప్పారు. ఉమ్మడి కృష్ణాజిల్లా బాక్సింగ్ ఆధ్వర్యంలో మున్సిపల్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన సబ్ జూనియర్ బాక్సింగ్ సెలక్షన్స్ కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరఫున ఎంపికైన క్రీడాకారులను అభినందించి వారికి స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ సెలక్షన్స్ ఉమ్మడి కృష్ణా జిల్లాల బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమ్మడి వీర రాఘవులు, కార్యదర్శి కే.వి చైతన్యకుమార్, కోశాధికారి బి బాలాజీ, కార్య నిర్వాహక కార్యదర్శి బి. రాజా రమేష్, అసోసియేషన్ బాక్సింగ్ కోచ్ లు హేమంత్ రెడ్డి సాయి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.

బాలుర జట్టు : జ్యోతి శివ స్మరణ్ (నారాయణ స్కూల్), జాన్ (రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్), సందీప్ సాగర్ (విజయ్ బ్రిలియంట్ హై స్కూల్), సూర్య ప్రణవ్ (శ్రీ చైతన్య స్కూల్), కార్తీక్ (ఉషోదయ హై స్కూల్), చైతన్య (ఎన్ ఎస్ ఎం హై స్కూల్), జీవన్ కుమార్(మౌంట్ కార్మెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, పాయకపురం). **బాలికల జట్టు :** కె.కార్తిక (బిషప్ హాజరయ్య హై స్కూల్), హేమ శ్రీ (ఎమ్ ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్)

రాత్రి గస్తీ పటిష్టం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ విజయవాడ పోలీసులు రాత్రి గస్తీ పటిష్టం చేశారు. విజయవాడ సీపీ ఎస్వీ.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ప్రతి రోజు రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేశారు. ప్రత్యేక పోలీసు బృందాలు, పోలీసు వాహనాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జీలు, హోటల్స్, నిర్మానుష్య ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహిస్తారు. ఈనేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముఖ్య ప్రదేశాల్లో పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఆయా పోలీసు స్టేషన్ల సీఐలు, వారి సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ నిర్వహించారు. అనుమానం ఉన్న వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా పై పటిష్టమైన నిఘా ఏర్పాటులో భాగంగా ముఖ్య ప్రదేశాల్లో లా అండ్ ఆర్డర్ అధికారులు ముమ్మర తనఖీలు నిర్వహించారు.

CHANGE OF NAME

I, Namburu Sai Sujith, S/o. Namburu Satyanarayana (Old Name) residing at # 27-23-193, Gopalareddy Road, Governerpet, Vijayawada, NTR District, A.P.-520002. I have changed my Father name to Namburu Venkata Siva Satyanarayana (New Name). Hence forth I will be known as Namburu Sai Sujith, S/o.Namburu Venkata Siva Satyanarayana

కార్మికుల హక్కులను పరిరక్షించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున మచిలీపట్నం రేవతి సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు తిరిగి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని మున్సిపల్ కార్మికుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా సీపీఐ నాయకులు మొదుమూడి రామారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికులు ఎంతగానో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నరేంద్ర మోదీ జీవోల రూపంలో హరిస్తున్నారని అన్నారు. ఈ కోడ్‌లతో కార్మికుల పని గంటలు పెరుగుతాయని కార్మిక హక్కులు నష్టపోతారని సంఘాలు పెట్టుకోవడం కూడా వీలు లేకుండా ఈ కార్మిక చట్టాలు తీసుకొస్తున్నారని బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ఈ ఒక కార్మిక కోడ్ ను తీసుకొచ్చి కార్మికులపై రుద్దుతున్నారని దేనికి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మద్దతిస్తుందని ఇప్పటికైనా కార్మికులందరూ సంఘటితం కావాలని కార్మిక హక్కులు కార్మికులే సాధించుకోవాలని అన్నారు. నియోజకవర్గ కార్యదర్శి ఒడుగు చైతన్య మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు తెల్లవారుజామునే రోడ్ల మీదకు వచ్చి దుర్భాలమైన పనిచేస్తూ వారి ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్న ఈ పారిశుధ్య కార్మికులకు చాలీచాలని జీతాలు ఇస్తూ వారి శ్రమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, సిఐటియు నాయకులు బూర సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ నాయకులు తాటిపర్తి రామకృష్ణ, శ్రీరామ్‌శెట్టి వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీమన్నా రాయణ, సిద్దిరెడ్డి మౌలాలి, సంఘంరెడ్డి కోటేశ్వరరావు, శీరంశెట్టి లలిత, సిఐటియు నాయ కులు జయరావు, రాజేష్, బుల్లెమ్మ, మున్సిపల్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

కార్మికుల హక్కులను పరిరక్షించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేలా నిర్ణయాలు తీసుకోవటం తగదనీ, దేశంలో కార్మికుల హక్కులు పరిరక్షించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం సార్వత్రిక సమ్మెలో భాగంగా చల్లపల్లిలో వామపక్షనేత నేతలు, కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటర్లో మానవహారం ఏర్పాటుచేశారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు మహమ్మద్ కరీముల్లా, యద్దనపూడి మధు, జన్ను జగన్, మీర్ రిజ్వాన్, ఈపూరి రాంబాబు, పరుచూరి జనార్ధన్, సిహెచ్.గంగాభవాని, మేడేపల్లి వెంకటేశ్వర రావు, బండారు కోటేశ్వరరావులతోపాటు పంచాయతీ పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, రవాణారంగ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల సమ్మె

విశాలాంధ్ర, ఉయ్యూరు : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించి, డిమాండ్లు ఆమోదించాలని కోరుతూ ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకారల సంఘాల ఉద్యోగులు బుధవారం సమ్మెలో పాల్గొని కేడీసీసీ బ్యాంకు ఉయ్యూరు బ్రాంచి ఎదుట కొద్దిసేపు ధర్నాచేసి నిరసన తెలిపారు. అసోసియేషన్ పెనమలూరు నియోజకవర్గ నాయకుడు షరీఫ్ మాట్లాడుతూ సహకార సంఘాలలో 2019 తరువాత పనిచేయుచున్న ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని, సహకార సంఘాల ఉద్యోగులకు హెచ్ ఆర్ అమలుచేసి ఉద్యోగవిరమణ వయస్సు 62 సంవత్సరాల కు పెంపుదల చేయాలని, వీటితో పాటు అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించి మిగిలిన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. బ్యాంకు పరిధిలో సహకార సంఘాల ఉద్యోగు లు పాల్గొని డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు.

ఉయ్యూరులో సార్వత్రిక సమ్మె

విశాలాంధ్ర-ఉయ్యూరు : నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ సీఐటీ యూ, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఉయ్యూరులో కార్మికులు, ఉద్యో గులు సార్వత్రిక సమ్మెలోపాల్గొన్నారు. సీఐటీయూ కార్యాలయం నుండి ప్రదర్శనగా ప్రధాన సెంటరుకు చేరుకుని డిమాండ్ల పరిష్కారం కోరుతూ నినాదాలతో హోరెత్తించారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే కోడ్లను రద్దుచేయాల ని, కార్మికులకు కనీస వేతనం అమలుచేయాలన్నారు. ఉపాధిహామీచట్టం సక్రమంగా అమలుచేసి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ నిలిపివేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔ ట్సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్చేశారు. కేంద్ర ప్రభుత్వం 2019 -2020లో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లు ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను హరించిందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్నాయని దుయ్యబట్టారు. సీఐటీయూ జిల్లా క మిటీ సభ్యుడు బి.రాజేశ్, రైతు సంఘం నాయకుడు అన్నేసుబ్బారావు, మహిళా సంఘ నాయకురాలు బి.కీర్తి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికులపై పనివత్తిడి తగ్గించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశవ్యాప్తంగ జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా సౌత్ సెంట్రల్ ఎంప్లాయిస్ సంఘ్ విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ ముందు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.ముఖ్య అతిథిగా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ యడ్ల నాగేంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8వ సెంట్రల్ పే కమిషన్ కమిటీ వెంటనే నియమించాలన్నారు. సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్లు ఏ.రమేష్ ,దేగల శ్రీను, సి అండ్ డబ్ల్యూ బ్రాంచ్ కార్యదర్శి కర్నూల్ సుకుమార్, చైర్మన్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ బ్రాంచ్ కార్యదర్శి ఎమ్మెస్ రావు, చైర్మన్ రమణారెడ్డి, మెడికల్ బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాసరావు, టికెట్ చెకింగ్ బ్రాంచి కార్యదర్శి బాలాజీ, స్టేషన్ బ్రాంచ్ కార్యదర్శి దాస్,చైర్మన్లు స్వర్గం శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు మణికుమార్ ఫణి రాజ్ కుమార్ ,అరుణ్ రాజ్ కుమార్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ...

విశాలాంధ్ర-విజయవాడ: దేశంలో 40 కోట్ల మంది కార్మికులు తిరుగుబాటు మోడీ ప్రభుత్వం పరాకాష్టకు గుణపాఠమని విజయవాడ నగర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ నిర్మాణ యూనియన్ నాయకులు మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని సంక్షేమ బోర్డు పునర్దించాలని కార్మికుల సొమ్ము 1200 కోట్లు జమ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆల్ ట్రేడింగ్ యూనియన్ కార్మికులు రథం సెంటం కు వేలాది మంది కార్మికులు తరలివచ్చారు కెనాల్ రోడ్డు లొబ్రిడ్జి తుమ్మలపల్లి కళాక్షేత్రం ఏలూరు రోడ్డు మీదగ ర్యాలీ ప్రదర్శనగా చేరుకొని లెనిన్ సెంటర్లో బహిరంగ సభలో కార్మికులు పాల్గొన్నారు.

చందర్లపాడులో....

దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా బుధవారం ఉదయం చందర్లపాడు అలివేలమ్మ తల్లి గుడి సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, ఆశ వర్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్,కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి. హెచ్ శ్రీనివాస్, సిఐటీయు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈదరకమల, వేల్పుల రాణి, భారతి, అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు వేమవరపు పిచ్చమ్మ, లక్ష్మి, సుజాత, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తోట రామారావు, మధ్యాహ్న భోజన కార్మికులు వి కుమారి ప్రజాశక్తి విలేకరి అరిగెల చిన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శాకంబరీ ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన అమ్మవారి సన్నిధిలో ఎంతో వైభవంగా శాకంబరీ ఉత్సవాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. శాకంబరీ ఉత్సవాలు గురువారం ఉదయం 9:30గంటలకు మహా పూర్ణాహూతితో ఉత్సవాలు ముగియనున్నాయి. కన్నుల విందుగా ఇంద్రకీలాద్రి పై రెండు ఆలయ ప్రాంగణంలో కూరగాయలతో అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటి వరకు ఆలయ అలంకరణ, కదంబం ప్రసాదం తయారీకి సుమారు 50 టన్నుల కూరగాయలు వినియోగించారు. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల దాతల నుంచి కూరగాయలు సేకరించారు. కనకదుర్గమ్మ అమ్మవారి మహామండపంలో ఉత్సవమూర్తి, ఉపాలయాల్లో దేవతామూర్తులంతా హరితవర్ణంతో విరాజిల్లుతున్నారు.

ప్రధానాచార్యులుగా పదోన్నతి పొందిన పసుమర్తి

విశాలాంధ్ర-కూచిపూడి : విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల (రాజమండ్రి) ప్రిన్సిపాల్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా కూచిపూడి నాట్య సహాయ అధ్యాపకులు డాక్టర్ పసుమర్తి శ్రీనివాస శర్మ (కూచిపూడి) పదోన్నతి పొందారు. ఆయన ఇప్పటివరకు కూచిపూడి నాట్య అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తుండగా సాంస్కృతిక శాఖ అధికారులు పదోన్నతి కల్పించడంతో బాధ్యతలను బుధవారం చేపట్టారు.ఈ సందర్భంగా కూచిపూడిలో ఆయన సహచర నాట్యాచార్యులు, కళాకారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

పైడికొండలపాలెంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పమిడిముక్కల: అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని వ్యవసాయ సహాయకులు యం.సునీల్ తెలిపారు. ఎకరానికి ప్రిమియం రూ.830లని చివరి తేదీ ఆగష్టు 15 ని,పసుపు జిల్లా యూనిట్ గా ఎకరానికి ప్రీమియం రూ.1100లని చివర తేదీ జూలై 31 ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఓ గణేష్ రెడ్డి ఎఇఓ ఎస్.సునీల్ గవాస్కర్ రైతులు పాల్గొన్నారు.

ముఖ్య ప్రకటన

నా క్లయింటు ఎన్.టీ.ఆర్.జిల్లా, విజయవాడ, కొత్తపేట, ఆంజనేయ వాగు కాపురస్తురాలు అయిన పోతిన వెంకటేశ్వరరావు గారి భార్య పోతిన ఆదిలక్ష్మి, హిందు, వయస్సు: 48 సం॥లు గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింటుకు వారి తల్లి గారైన కొరగంజి పైడేశ్వరరావు గారి భార్య శాంత కుమారి గారు వ్రాసిన వీలునామా ద్వారా నా క్లయింటుకు సంక్రమించి యున్నది. కొరగంజి శాంత కుమారి గారు సదరు వీలునామాను జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు, విజయవాడ నందు దస్తావేజు నెం. 109/2018, ది. 28-02-2018వ తేదీన రిజిస్ట్రేషన్ చేయించినారు. దరిమిలా సదరు కొరగంజి శాంత కుమారి గారు సదరు వీలునామాలో ఎట్టి మార్పులు చేర్పులు చేయకుండా అదియే వారి ఆఖరి వీలునామాగా వుంచి ది. 06-12-2022వ తేదీన పరమపదించినారు. వారి మరణానంతరము సదరు వీలునామాలోని అంశముల రీత్యా నా క్లయింటు సదరాస్తిని సర్వ సంపూర్ణ హక్కుభుక్తములతో నిర్వివాదముగా అనుభవించు చున్నారు. ది. 02-07-2025వ తేదీన నా క్లయింటు షెడ్యూలు ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజులు అనగా దస్తావేజు నెం. 1278/86, ది. 19-3-1986 (యస్ఆర్ఓ, విజయవాడ) మరియు ఇతర దస్తావేజులతో కలిపి ఫొటోస్టాట్ తీయించుటకు ఆంజనేయ వాగు సెంటర్‌నందు గల విజయలక్ష్మి జిరాక్స్ షాపు నందు జిరాక్స్ తీయించి సదరు జిరాక్స్ కాపీలను తీసుకొని ఇంటికి వెళ్ళి చూసుకొనగా సదరు పై తెలిపిన దస్తావేజు నెం. 1278/86 దస్తావేజు కనబడలేదు. సదరు దస్తావేజును గురించి నా క్లయింటు పరిసర ప్రాంతములలో వెదుకగా దస్తావేజు దొరకలేదు. కనుక ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు దస్తావేజు ఎవ్వరికైననూ దొరికినచో నాకు గాని నా క్లయింట్‌కి గాని అప్పచెప్పవలెను. అంతే గాని సదరు దస్తావేజు రీత్యా జరిగే ఎటువంటి లావాదేవీలు, అన్యాక్రాంతములు నా క్లయింట్‌ను గాని షెడ్యూలు ఆస్తిని గాని ఏ విధముగానైననూ బైండ్ చేయజాలవనిన్నీ మరియు నా క్లయింట్ చట్టరీత్యా తీసుకొనబోయే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యత వహించవలసి యుంటుందని ముందుగా తెలియజేయడమైనది. **షెడ్యూలు:** ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ 1 టౌన్, కొత్తపేట, (అంజనేయు పేట) ఆంజనేయ వాగులో యున్నట్టి ఆస్తికి పాత మున్సిపల్ వార్డు నెం. 4, దరిమిలా మున్సిపల్ వార్డు నెం. 5, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం.9, రెవిన్యూ వార్డు నెం.1, బ్లాకు నెం.7, యన్.టి.యస్. నెం.1247, అసెస్మెంటు నెం.2331, కొత్త అసెస్మెంటు నెం. 25047, డోరు నెం.9-41-7 దాఖలా చ.గ. 102-6-6లు స్థలము ఇందలి గ్రౌండ్, ఫస్టు మరియు సెకండ్ ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి.మేడ బిల్డింగు కట్టడములు వగైరాలతో సహా గల స్థిరాస్తికి హద్దులు: **తూర్పు:** దుర్గాశి రామస్వామి గారి ఆస్తి అ.37-0లు, **దక్షిణం:** పైల పరశురామయ్య గారి ఆస్తి అ.28-6లు, **పడమర:** పబ్బిశెట్టి వెంకటేశ్వరరావు గారి ఆస్తి అ.29-0లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు కొంత, రాయన సింహాచలమ్మ గారి ఆస్తి కొంత అ. 28-6లు.

ఇట్లు

పత్రా రవికుమార్, ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి, న్యాయవాది
అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-15. ఫోన్: 9908107491

విజయవాడ, ది. 09-07-2025

కార్మికసంఘాల సమ్మె విజయవంతం

తిరువూరులో..

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కేంద్రప్రభుత్వ విధానాలకు నిరసనగా కార్మికసంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు విస్సన్నపేటలో బుధవారం జరిగిన సమ్మె విజయవంతమైంది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని సివిల్‌సప్లై, ఆర్టీసీ, మధ్యాహ్నభోజనం, పాఠశాల పారిశుధ్య సిబ్బంది, సహకారసంఘాల ఉద్యోగులు పనులు నిలిపివేసి, బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పుట్రేల రోడ్డు నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు కార్మికుల ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఎం.త్యాగరాజు మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐటీయూసీ నాయకులు గంజాల నాంచారయ్య, దంతాల వెంకటేశ్వరరావు, జె.దానయ్య, పసుమర్తి శ్రీనివాసరావు, గున్నా శ్రీనివాసరావు, కె.ఏసు, మురళి తదితరులు పాల్గొన్నారు. సీపీఎం అనుబంధ వ్యకాస జిల్లా నాయకుడు వి.నాగరాజు ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు, సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర నాయకుడు డి.హరినాథ్ ఆధ్వర్యంలో ఏఐసీసీటీయూ నాయకుల నాయకత్వంలో బంద్, ప్రదర్శనలు జరిగాయి.

కార్మిక సంఘాలతో దద్దరిల్లిన తిరువూరు

విశాలాంధ్ర-తిరువూరు: కార్మిక సార్వత్రిక సమ్మె ఏఐటీయూసీ మెడికల్ ఎంప్లాయిస్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మధిర రోడ్డు సెంటర్, మెయిన్ రోడ్డు, బోస్ బొమ్మ సెంటర్, జై వావి సెంటర్, చీరాల సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు విజయవంతంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఏఐటీయూసీ నాయకులు మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే మీరా కార్పెంటర్, ఏఐటీయూసీ నాయకులు మాలపాటి ఉదయ్, ఎస్కే సుభాని, నృసింహాద్రి వనమాలి, వల్లపు మురళి, సిఐటియుసి నాయకులు బి వెంకటేశ్వరరావు, రవి ఎస్.వి భద్రం ప్రజాసంఘాల నాయకులు ఎస్ నాగేశ్వర్ రెడ్డి, మేకల నాగేంద్రప్రసాద్, ఎస్ కుమారి, ప్రజా సంఘాల నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, పారిశుద్ధ కార్మికులు,ఆర్టీసీ ఎంప్లాయిస్, ఆటో వర్కర్స్,రిక్షా కార్మికులు, చేతివృత్తు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో సమ్మె సెక్సెస్

విశాలాంధ్ర-గుడివాడ : జాతీయ కార్మిక సంఘల పిలుపు మేరకు గుడివాడలో అన్ని కార్మిక సంఘాల అధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమ్మె పూర్తిస్థాయిలో సెక్సెస్ అయింది. ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ శ్రామికు హక్కుల పోరాడ సంఘం ఆధ్వర్యంలో ఆటో నగర్‌లో కార్మికులు సమ్మెలో పాలొన్నారు. శ్రామిక పోరాట హక్కుల సంఘం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి : దేశవ్యాప్తంగా కార్మిక

కూచిపూడి

సంఘాలు ఇచ్చిన సమ్మె మొవ్వలో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల నాయకులు,పాఠశాల పారిశుధ్య కార్మిక నాయకులు, యూటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు పాగోలురమేష్ బాబుతదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర నందిగామ :- నాలుగు నల్ల చట్టాలతో కార్మికుల హక్కులను భంగం కలిగించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి గాంధీసెంటర్‌వరకు ప్రజా సంఘాలు, సిఐటీయు అనుబంధ సంస్థలు, వామపక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు, సిఐటియు నాయకులు కటారపు గోపాల్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి అంజి, నాయకులు కర్రి వెంకటేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దసరపు సైదా, అధ్యక్షులు సఖినేటి నరేష్, మాణిక్యం పరిమి రవి,శీను, అంగన్వాడి యూనియన్ నాయకులు కొల్లి సరళ, వెంకట్రావమ్మ,ఆశ వర్కర్స్ దేవి,వనజ,కవిత, ఆదిలక్ష్మి మధ్యాహ్న భోజనం వర్కర్లు సుశీల,తులసమ్మ,గ్యాస్ కార్మికులు బెల్లంకొండ నాగేశ్వరరావు,ముసలి,లక్ష్మి ముఠా కార్మికులు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పట్టణంలోని వివిధ సంఘాల కార్మికులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు అంబోజీ శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో అంగన్వాడి, ఆశ, మున్సిపల్,ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మికులు, వివిధ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు భోగ్యం నాగులు, మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసుతుల్లా, మస్తాన్, అదాం, విజయ్, సిఐటియు నాయకులు, కమల, నాగమణి, శేషు కోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోపరేటివ్ సొసైటీల సిబ్బంది నిరసన ధర్నా

విశాలాంధ్ర-కూచిపూడి : ఏ.ఐ.బి.ఈ.ఏ.అసోసియేషన్ పిలుపు మేరకు ఈ రోజు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె భాగంగా మొవ్వ కో-ఆపరేటివ్ బ్యాంక్ శాఖపరిధిగలమొవ్వ, మొవ్వ పాలెం, కూచిపూడి, అయ్యంకి, చినముత్తేవి, కోసూరు, కాజ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు చెందిన 25 మంది సిబ్బంది మొవ్వ కో-ఆపరేటివ్ బ్యాంక్ శాఖ నందు బుధవారం ధర్నా నిర్వహించారు. సహకార బ్యాంకుల వ్యవస్థ గత మార్గదర్శకాలనే చేపట్టాలని పేర్కొంటూ తమ ఎనిమిది డిమాండ్లుఅమలు చేయాలని డిమాండ్ చేశారు ఉద్యోగుల డిమాండ్లసాధన కొరకు మొవ్వ బ్రాంచ్ మేనేజర్ కే సుధీర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగాబ్యాంకు తోపాటు సంఘాల లావాదేవీలు నిలిచిపోయాయి.

కార్మికసమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించి తక్షణమే ఆదుకోవాలని కార్యకర్తలు బుధవారం స్థానిక సచివాలయం వద్ద నిరసన దీక్షను చేపట్టి భారీ ర్యాలీగా తహశీల్ధారు కార్యాలయానికి చేరుకుని తహసీల్ధారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర కృష్ణ నాగరాజు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, కస్తూరి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాగిత శ్రీను రవి రాజు అబ్బులు బాజీ వెంకటేశ్వరరావు వంగల రాజు ఆటో యూనియన్ నాయకులు ఆకులూరి వెంకటేశ్వరరావు, గండు రాము, మిడ్ డే మిల్ వర్కర్ యూనియన నాయకురాలు లక్ష్మి, ఎఫ్ఎ నాయకులు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక సంఘాల ప్రదర్శన

విశాలాంధ్ర-గంపలగూడెం.: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా కార్మిక-కర్షక సంఘాల ప్రదర్శన చేశారు. కేంద్ర తోటమూల రింగ్ సెంటర్ నుండి గంపలగూడెం గాంధీ సెంటర్ మీదుగా గంపలగూడెం తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కు తమడిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. గంపలగూడెం గాంధీ సెంటర్లో జరిగిన సభలో ఏఐటీయూసీ నాయకులు షేక్ నాగుల్‌మీరా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కార్మికుల కోరిక నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మీసాల గోపి, ఏఐటీయూసీ నాయకులు షేక్ నాగుల్‌మీరా, కోపరేటివ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చింతిరాల. నాగేశ్వరావు ,రైతు సంఘం నాయకులు చెరుకు .వీరారెడ్డి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, పి. సుమలత, అరుణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకులు వేముల .ఉష, షేక్ .నజీమా, కస్తూరి, కోపరేటివ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు షేక్. ఉస్మాన్, రామకృష్ణ, కనకదుర్గ, అర్వపల్లి. శ్రీనివాసరావు, వెంకట నర్సయ్య, రైతుసంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మద్ది రెడ్డి. వెంకట్ రెడ్డి వివిధ ప్రజాసంఘాల నాయకులు మల్లవర పూ. కుటుంబరావు, బండి. వీరబాబు, గుంటుపల్లి. వీరభద్రం, నాళ్ల. చినసత్యం బాబు, మీసాల. గోపాలరావు, ఏఐటీయూసీ నాయకులు గౌతంరాజు. రామకృష్ణ తదితరులతో పాటుగా అంగన్వాడి, ఆశా వర్కర్స్, సహకార సంఘాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ర్యాలీ

విశాలాంధ్ర-కంచికచర్ల: కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్వక సమ్మెలో భాగంగా కంచికచర్ల వీరులపాడు మండలాల ఐఎఫ్ టీయు అనుబంధ సంఘాల కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం కంచికచర్లలో జాతీయ రహదారిపై భారీనిరసన ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి హరికృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు ఇనపనూర్తి విజయరావు, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు తిరుమల శెట్టి సత్యనారాయణ, జీనెపల్లి స్వామి, మర్రిపూడి చిన్న తదితరులు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సును గాలికి వదిలేసిన కేంద్ర ప్రభుత్వం, కార్మికులను బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్లను తయారుచేసిందన్నారు. కేంద్రం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆమోదం తెలియజేయడం చాలా దురదృష్టకరమన్నారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. హరికృష్ణరెడ్డి, కంచికచర్ల మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కాలవ వెంకట్రావు, లక్కి శెట్టి ఆంజనేయులు, బండారి శీను, బడేటి దాసు, కంచికచర్ల మండల కార్యదర్శి కాశి పోయిన రాంబాబు, కంభంపాటి శ్రీను, జీనేపల్లిస్వామి, కాకుమాను రామారావు, పులి శ్రీను, మునియప్ప శివరాం, మల్లి డొనాల్, ప్రభారాణి, వనజాక్షి, తిరుమలశెట్టి సత్యనారాయణ, విజయరావు, దుర్గారావు, ఆనంద్ శివ రామారావు, నంద్రు రమేష్, షేక్ బాజీ, ఒంటిపులి రాజు, సయ్యద్ గాలిసా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

విశాలాంధ్ర - దుగ్గిరాల : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక కర్షక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దుగ్గిరాలలో ప్రదర్శన నిర్వహించినట్టు మండల కార్యదర్శి కే శ్రీనివాస్ అధ్యక్షతన తెలిపారు. సంఘం మండల అధ్యక్షులు ఎన్. యోగేశ్వరరావు , రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కే.కోటేశ్వరరావు, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు, అద్దంకి పాములు, వి.శేషగిరి, బి.నరసింహ, ఎం.సుందరరావు, పి.శ్రీరాములు, వెంకటేశ్వర్లు, చిరంజీవి, సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా వామపక్ష శ్రేణులు, వ్యవసాయ కార్మికులు

విశాలాంధ్ర- అమరావతి : జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా వామపక్ష శ్రేణులు, వ్యవసాయ కార్మికులు మండల కేంద్రమైన అమరావతిలోనే బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహ వద్ద నుండి ప్రధాన రహదారిలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ ఏరియా నాయకులు శరణం విజయ్, సిఐటియు నాయకులు బి సూరిబాబు, సిపిఎం నాయకులు ఎస్కే మోహిదీన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ జాతీయ సార్వత్రిక సమ్మెలో భాగంగా మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాలరాసే కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మిక సంఘాలు సమైక్యంగా ఉద్యమ బాట చేపట్టి కేంద్రపాలక మంత్రిత్వ విధానాన్ని కళ్ళు తెరిపించేందుకు సమయత్వం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల సిపిఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు, అమరావతి కార్యదర్శి ముని, కార్మిక సంఘ నాయకుడు వి వేదాంతం అశోక్, రాజు, బుజ్జి, ఎస్.కె షాహిన్, లీలావతి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకుడు కొజ్జా శ్రీనివాసరావు, స్వర్ణ భారతి, ఆశ వర్కర్లు, ఆయాలు, ఆరోగ్య కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు పాల్గొని సార్వత్రిక సమ్మె విజయవంతం చేశారు

ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - కారంపూడి : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పట్టణంలో వామపక్షాలు వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసన ర్యాలీ చేపట్టిన అనంతరం సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతు కార్మిక చట్టాలను కాలరాసి కార్పోరేట్ శక్తులకు చుట్టాలను చేశారని కేంద్రప్రభుత్వాన్ని ఆయన దుయ్యబట్టారు. కార్పోరేట్లకు ఎర్రతివాచి పరచి, వారి స్వలాభం కోసమే పాలన అన్నట్లు దేశంలో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మేకపోతు చినకోటిరెడ్డి, పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, సిపిఐ(ఎంఎల్) నాయ కురాలు పద్మ, శ్రీను, వెంకటేశ్వర్లు, విఆర్ఎలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన



విశాలాంధ్ర - పెదకూరపాడు : జాతీయ సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల పరిధిలోని 75 తాళ్లూరు బస్టాండ్ సెంటర్లో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు, సిపిఐ సీనియర్ నేత చిల్లాపల్లి పానయ్య, నియోజవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు దొడ్డ రాజు, 75 తాళ్లూరు సిపిఐ శాఖ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు ఎస్కే సుభాని, బెజ్జం వసంతరావు, జంగాల బాబు, వెంకటేశ్వర, కిషోర్ పాల్గొన్నారు.

కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలి

- సార్వత్రిక సమ్మె విజయవంతం
- పట్టణంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - చిలకలూరిపేట: మోడీ అమలు చేస్తున్న కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలని వామపక్షాలు, ప్రజాసంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక కార్మిక సమ్మె విజయవంతమైంది. సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నుంచి వందలాదిమంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఎన్.ఆర్.టి. సెంటర్ నుంచి గడియార స్తంభం, కళామందిర్ సెంటర్ భారీగా ర్యాలీ జరిగింది. కళామందిర్ సెంటర్ వద్ద ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. మోడీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతన చట్టాలను అమలు చేయకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ పాలనకు కార్మికులు ఘోరీ కడతారని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు, వ్యవసాయ రంగంలో ప్రతి కూలమైన విధానాలను అమలు చేస్తోందన్నారు. కొవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవన్నారు. దేశంలో ప్రభుత్వ రంగంలో నవరత్నాలుగా పేరొందిన రైల్వేలు, ఎల్ఐసీ, విమానయానం, బీఎస్ఎన్ఎల్, తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. దేశంలో అధికార గర్వంతో సకల రంగాలను నాశ నం చేయాలని చూస్తున్న బీజేపీ విధానాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబూరావు, సీఐటీయూ మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీఇన్చార్జి ఎం రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్‌సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఐద్వా నాయకురాలు పి.భారతి, నాయకులు ప్రతాప రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య, అంజయ్య, రైతు సంఘం నాయకులు చంద్ర కొండలరావు, కసా సాంబయ్య, చౌటుపల్లి నాగేశ్వరావు, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లి కార్జున్, బ్యాంక్‌ఉద్యోగుల నాయకులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చారు.. ప్లాట్లు ఇవ్వటం మరిచారు

- గత ప్రభుత్వ నిర్వాకంపై రెవెన్యూ కార్యాలయం ఎదుట ఎస్టీ మహిళల ధర్నా

విశాలాంధ్ర - దాచేపల్లి : గత ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన వాటికి స్థలాలు చూపించి ప్లాట్లుగా ఏర్పాటు చేసి తమకు ఇవ్వాలని దాచే పల్లిలోని ఎస్టీ కాలనీలో లబ్ధిదారులు రోడ్డెక్కారు. కాలనీలో మహిళలు తమకు ఇచ్చిన పట్టాలను తీసుకొని బుధవారం రెవెన్యూ కార్యాలయం వద్ద కు చేరుకొని ఆందోళన చేశారు. స్థలాలు చూపిం చాలని తహశీల్దార్ గోగసాని శ్రీనివాస యాదవ్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధి దారులతో ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వాటిని పరిశీలించి లే అవుట్లలో ప్లాట్లు వేసి అప్పగిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హయాంలో తొలుత వేసిన రెండు లే అవుట్లలో దాదాపు 1200 మం దికి ఇళ్ళ స్థలాలిచ్చారు. వాటిలో సగానికి పైబడిన ప్లాట్లలో లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకొని అక్కడే నివశిస్తున్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు మరో రెండు లే అవుట్లు వేసి ఇంకో రెండు వేల మంది లబ్ధిదారుల పేర్లను ఆన్ లైన్ చేసి ఇంటి పట్టాలిచ్చారు. అందులో పాత్రికేయులు, నగర పంచాయతీ కార్మికులు, మహిళలు ఉన్నారు. కావున కొత్తగా వేసిన లే అవుట్లలో ప్లాట్లు వేసి అప్పగించాలని ప్రభుత్వాన్ని లబ్ధిదారులు కోరుతున్నారు.

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కార్మికుల శ్రమ దోపిడి

విశాలాంధ్ర-మంగళగిరి: కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా మంగళగిరి పట్టణంలో బుధవారం సార్వత్రిక సమ్మె సంపూర్ణంగా జరిగింది. సమ్మె సందర్భంగా మంగళగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహి చారు. ముందుగా ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపిస్తూ, డప్పుల వాయిద్యాలతో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు, సిఐటియు అనుబంధ సంఘాల యూనియన్లు, ఏఐవైఎఫ్ ప్రజా, వైయస్సార్‌టియుసి ఆధ్వర్యంలో జరిగింది. పాత బస్టాండ్ సెంటర్లో ప్రజానాట్యమండలి కళాకారులు కార్మికులకు సంబంధించిన గేయాలను ఆలపించారు. అంబేద్కర్ సెంటర్లో సభ జరిగింది. ఈ సభకు సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపత య్య, సిపిఐ పట్టణ కార్యదర్శి, ఏఐటి యుసి జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ల ప్రయోజనాల కోసమే కార్మికుల శ్రమ దోపిడీ చేస్తుందని మండిపడ్డారు. కార్మిక, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఐక్యంగా ఉండి ఉద్యమించా లని పిలుపునిచ్చారు. ఆత్మకూరు, నూతక్కి, పెద్దవడ్ల పూడి గ్రామాలలో సిపిఐ, సిపిఎం, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాలలో పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పంతగాని మరియ దాసు, జవ్వాది సాంబ శివరావు, కృష్ణ, ఎస్.కె మదీనా, కళ్ళం మోహన రెడ్డి, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు, దుర్గారావు, గజవల్లి వెంకట కృష్ణారావు, జాలాది విజయ రావు, బాపనపల్లి శ్రీనివాసరావు, వల్లభాపురం నాగేశ్వరరావు, ఎస్కే సుభాని, కుమార్ సత్యనారాయణ రెడ్డి, సిఐటియు నాయకులు, వివి జవహర్లాల్, జె.వి రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, వై కమలాకర్, బాలాజీ, ఏఐవైఎఫ్ప్రజా న్యా నాయకులు కే కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తుళ్లూరులో సార్వత్రిక సమ్మె

విశాలాంధ్ర - తుళ్లూరు : తుళ్లూరులో బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మె సందర్భంగా తుళ్లూరు అంబేద్కర్ సెంటర్ నుంచి సినిమా హాల్ వరకు కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించాయి. నినాదాలతో సాగిన ఈ ర్యాలీలో కార్మికుల హక్కుల పరిరక్షణకు ఉమ్మడి ఉద్యమం అవసరమని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముప్పాళ్ళ శివశంకరరావు, కాటోతు ఈశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం, ఖమ్మంపాటి దేవునిదయ, షేక్ నాగుల్ మీరావలి, తోకల అనురాధ, తోకల జయమ్మ, బెజవాడ యాకోబు, మర్రి సురేష్, బండి సాంబయ్య పాల్గొన్నారు.

పెదకూరపాడులో నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - పెదకూరపాడు : కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్ర ఇబ్బందులకు కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అభ్యుదయ రచయితల సంఘం, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు కొమ్మాలపాటి శరత్ చంద్రజ్యోతిశ్రీ అన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా నియోజవర్గ కేంద్రమైన పెదకూరపాడులో బస్టాండ్ సెంటర్లో బుధవారం ఏఐటీయూసీ, సిఐటియుల ఆధ్వర్యంలో పెదకూరపాడులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దరిశి శేషారావు, వీఆర్వో సంఘం నాయకులు రామకృష్ణ, ప్రసాదు, ఏడుకొండలు, ఆశాకార్యకర్తలు, ఆటో వర్కర్స్, పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు జీవీ ఆర్థికసాయం

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం, సరికొండపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలను ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండ కార్యాలయంలో బాధితులకు వంట సామాన్లు, బియ్యం, మరియు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అగ్ని ప్రమాదంతో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని జీవీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన పనిని సకాలంలో పూర్తి చేయాలి

- మండల పరిషత్ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీఓ

విశాలాంధ్ర - దుర్గి : ప్రభుత్వం ఇచ్చిన పనిని సకాలంలో పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీఓ పిహెచ్ సత్యప్రసాద్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచికపై సచివాలయాల సిబ్బందికి ఒక్క రోజు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల పురోగతికి రూపొందించిన 9 అంశాలపై ట్రైనర్స్ సైదులు, మల్లిఖార్జునరావు శిక్షణ ఇచ్చారు. 2023,24,25,26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి అన్ని శాఖల సమాచారాన్ని కోడీకరించి ఈగ్రామ్ స్వరాజ్ పోర్టల్ నందు సకాలంలో వివరాలు నమోదు చేయాలన్నారు. తొలుత మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డా.శివరామకృష్ణ,హౌసింగ్ ఏఈ ఇస్టేర్ రాణి,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ గోపాల్ సింగ్,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర - దాచేపల్లి : 2023-24కు సంబంధించిన పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను తయారు చేసి ప్రభుత్వానికి తాజాగా ఆన్‌లైన్ ద్వారా నివేదిక పంపినట్లు ఇన్చార్జి ఎంపీడీఓ వీరయ్య చెప్పారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయాల ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు.

సబ్సిడీపై దాణా పంపిణీ

విశాలాంధ్ర - వినుకొండ : పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా బుధవారం వినుకొండ మండలం చీకటి గల పాలెం గ్రామంలో వినుకొండ ఏరియా పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ శ్రీరాములు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, డీసీసీబి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు సందర్శించారు. చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సబ్సిడీపై అంద జేస్తున్న దాణ, గడ్డి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా రైతులు మేలైన పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా సబ్సిడీపై విత్తనాలను, దాణా లను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట రెడ్డి, తిరుపతి రాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, పిట్టబండ పశువైద్యాధికారి డాక్టర్ అమీర్ భాష, 1962 అంబులెన్స్ పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

- గంజాయి వాడకంతో జీవితం నాశనం
- పాఠశాలలు, కళాశాలల వద్ద ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు
- ఎస్సై చిరుమామిళ్ల వెంకట్

విశాలాంధ్ర - మంగళగిరి : మాదక ద్రవ్యాలు, గంజాయి సేవించడం వలన జీవితాలు నాశనం అవుతాయని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలు సేవించటం వలన కలిగే దుష్పలితాలపై గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మురళీకృష్ణ సూచనల నేపథ్యంలో సీఐ వై శ్రీనివాసరావు సహకారంతో మంగళగిరి పరిధిలోని విజే డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గంజాయి సేవించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి వినియోగిస్తూ, పట్టుబడిన వారికి ప్రభుత్వ పథకాలను రద్దు చేశామని గుర్తు చేశారు. ఈ కేసులో తరచూ పట్టుబడితే పిడి యాక్ట్‌తో పాటు నగర బహిష్కరణ తప్పదని తెలిపారు. కళాశాల వద్ద ఆకతాయిలు వేధింపులకు పాల్పడుతుంటే తమకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. కళాశాల ప్రాంగణంలో, సమీపంలో సీసీ కెమెరాలును విధిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులు సంచరించినా, అల్లర్లకు పాల్పడినా అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ స్పష్టం చేశారు.

కూటమి పాలనలో గడపగడపకు సుపరిపాలన

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు సుపరిపాలన అందుతూ ప్రజలు సురక్షితంగా ఉన్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమం వినుకొండ నియోజకవర్గంలోని, చీకటి గల పాలెం గ్రామంలో నిర్వహించగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరై పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ తదితర సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత వైసిపి పాలనలో గంజాయి, గుట్కా, డ్రగ్స్ ఆంధ్రగా మార్చి యువతను నాశనం చేశారని అన్నారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టించడం, ఎదిరించిన వారిని హత్యలు చేయటం ఇలా దుర్మార్గపు పాలన సాగించారని అన్నారు. దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలికారన్నారు. నాడు భయంతో రాష్ట్రాన్ని వీడి పరిశ్రమలు పారిపోయి యువత ఉద్యోగ ఉపాధి కోల్పోవడం జరిగిందన్నారు. కూటమి పాలనలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 9 లక్షల30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయని, తద్వారా రాష్ట్రంలో 8 లక్షల మంది యువతకు ఉద్యోగ ఉపాధి రాబోతుందన్నారు. కార్యక్రమంలో జెడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం : మేకపోతుల

విశాలాంధ్ర - మాచర్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిర సిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మె బుధవారం సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ, ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో పట్టణ భారీ ర్యాలీ నిర్వహిం చారు. సందర్భంగా సిపిఐ కార్యదర్శి మేకపో తుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు బండ్ల మహేష్, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్, ఎం సిపిఐయు నాయకులు మాచవ రపు నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన ప్రభుత్వాలు ఆదిశలో కనబడటం లేదన్నారు. ఎందరో ప్రాణ త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధిం చుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించటం దుర్మార్గం అన్నారు. 8 గంటల పని దినాలను కాదని 12 గంటల పాటు పని చేయాల్సిందే అంటూ చట్టాలను మార్పు చేయడం కార్పొరేట్‌లకు దోచి పెట్టడమేన్నారు. నాడు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతి రేకించిన నేటి పాలకులు వాటిపై ఇప్పుడు నోరు మెదపక పోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సం దర్భంగా మున్సిపల్ రోడ్డు నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో కుందుర్తి వీర బ్రహ్మాచారి, వీరాచారి, చెన్న కేశవరావు, బద్రి, నాగార్జున కొండ, శివ, బ్రహ్మం, మహేష్,శివ, రమణ, శివ, అన్నమ్మ నాగరాజు, ప్రకాష్, సంపూర్ణమ్మ, కోటేశ్వరమ్మ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతిరెడ్డికి, ప్రసన్న కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : నెల్లూరు జిల్లా మహిళ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసిపి నేత నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు బుధవారం తీవ్రంగా ఖండించారు. మహిళ పట్ల అసభ్యకరంగా నోరు పారేసుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగంగా ప్రశాంతి రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర మహిళలు తగిన విధంగా ప్రసన్న కుమార్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మహిళలను అగౌరవ పరుస్తూ, కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్న కుమార్ రెడ్డి పై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

- తాడేపల్లిలో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర - తాడేపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతి రేక విధానాలు విడనాడాలని మాజీ రాజ్యసభ సభ్యులు మధు సూచించారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం తాడేపల్లిలో భారీగా సమ్మెలో పాల్గొన్న కార్మికులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా గుడి వద్ద సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షతన జరిగిన సభలో మధు పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాం భూపాల్, ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, షేక్ బాషా, షేక్ కాశీం, ప్రసాద్, సిఐటియు రాష్ట్ర నాయకులు ఆర్పివి నరసింహారావు, పిన్నమనేని విజయ, కంచర్ల కాశయ్య, టి వెంకటయ్య, ఆర్ శ్రీనివాసరాజు, ఎస్ గిరిజ, కె మేరీ, బూరుగ వెంకటేశ్వర్లు, ఏ చివరి భర్తలం, కే బాబురావు, ఎన్ నాగేశ్వరరావు, కే లక్ష్మి, వి రేణుక, సుజాత, బి కమల, శివ నాగలక్ష్మి, అరుణ, కూరపాటి స్టీవెన్, సూరి, అంకయ్య, రమాదేవి, కె ఆదినారాయణ, డి శ్యామల,సతీష్, వెంగమ్మ, పి సంతోషం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మె.. కార్మిక సంఘాల ప్రదర్శన

- బ్యాంకు సేవలకు అంతరాయం

విశాలాంధ్ర - గురజాల : కార్మిక వ్యతిరేక విధానాల వైఖరిని నిరసిస్తూ పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మె బుధవారం జరిగింది. సమ్మెలో భాగంగా గురజాలలో కార్మిక సంఘాలు ఎర్రజెండాలతో ప్రదర్శన జరిపారు. స్థానిక బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కొత్త చట్టాలను రద్దు చేయాలన్నారు. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తుందని కార్మిక సంఘాలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఎం సిపిఐ రాష్ట్ర కమిటీ నాయకుడు అబ్రహం లింకన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మీ కుమార్ రెడ్డి, సిఐటియు శ్రీనివాసరావు, అంగన్ వాడీలు, ఆశవర్కర్లు, నగర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - పెద నందిపాడు: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా బుధవారం తలపెట్టిన ప్రజాసంఘాల సమ్మె పెద నందిపాడులో విజయవంత మైంది. ఈ సందర్భంగా స్థానికతహసీల్దార్ హేనాప్రియకు ప్రజాసంఘాల నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్య క్రమంలో శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జి.రమణ, సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం జిల్లాసహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు, నాయకులు జంపని రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, వివిధ సంఘాల నాయకులు పార్వతి, ధనలక్ష్మి, రమాదేవి, మేరీ వుడ్, షేక్ షమీ, మద్రి లక్ష్మి, అనూష, లలిత, కుమారి, శివలీల, విజయమ్మ, విమల, సరళ, సరిత రత్నకుమారి, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు జిల్లా ఫుట్‌బాల్ సెలక్షన్స్

విశాలాంధ్ర- గుంటూరు సిటీ : గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన పేరేచర్ల గ్రౌండ్ నందు సబ్ జూనియర్ బాయ్స్ కేటగిరి సంబంధించి గుంటూరు జిల్లా ఫుట్బాల్ సెలక్షన్స్ జరుగుతాయని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, స్టేట్ జాయింట్ సెక్రటరీ కుమ్మర క్రాంతికుమార్, జిల్లా సెక్రటరీ దుర్గా మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు బుధవారం తెలిపారు. ఈ సెలక్షన్స్‌లో ఎంపిక అయినవాళ్లు నల్లమల జోన్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ నల్లమల జోన్‌లో నాలుగు జిల్లాలు (గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలు) పాల్గొంటాయి. దీనిలో విజయం సాధించిన టీమ్‌ని ఈ నెల 12, 13 తేదీలలో రాజమండ్రిలో జరగబోయే స్టేట్ లెవెల్ ఫైనల్ రౌండ్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని క్రాంతికుమార్ తెలియ జేశారు. సీఆర్సీ ప్లేయర్ రిజిస్ట్రేషన్ సరిగా చేపించుకోవాన్నారు. ఈ రిజిస్ట్రేషన్ కోసం ఈ సెలక్షన్స్‌లో పాల్గొనేవారు ఆదార్ కార్డు, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ (2012-2013), పాస్‌ఫోటో తీసుకొని గురువారం ఉదయం 8:00 గంటలకు కోచ్ బ్రహ్మంకు(ఫోన్7337585790)రిపోర్ట్ చేయాలని తెలిపారు.

తాళ్లూరు సొసైటీ అధ్యక్షులుగా ఏటుకూరి రత్నబాబు

విశాలాంధ్ర - పెదకూరపాడు : పెదకూరపాడు గ్రామానికి చెందిన ఏటుకూరి రత్నబాబు 75 తాళ్లూరు సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని, రైతులు కావల సిన ఎరువులను విత్తనాలను సొసైటీ ద్వారా అందించే దిశగా కోపరేటివ్ సొసైటీ చైర్ పర్సన్ సిబ్బంది కమిటీ సభ్యులు తోడ్పడాలన్నారు. నూతనగా ఎన్నికైన రత్నబాబు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

విద్యాసంస్థలకు 100గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు నిషేధం

- ఉల్లంఘిస్తే షాపు సీజ్ చేస్తాం
- డీఎస్పీ జగదీష్ హెచ్చరిక

విశాలాంధ్ర - గురజాల: గురజాలలో పొగాకు ఉత్పత్తుల విక్రయం షాపులపై డీఎస్పీ వి. జగదీష్ బుధవారం తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల పరిధిలో 100 గజాల దూరంలో పొగాకు ఉత్పత్తులు సిగరెట్, నిషేధిత గుట్కాలు ఇతర పొగాకు ఉత్పత్తులు అమ్మకం, కొనుగోలు, ప్రదర్శన యాక్ట్ ప్రకారం నిషేధమన్నారు. ఈ ప్రాంతాలలో షాపు యజమానులు ఉల్లంఘన జరిపితే షాప్ సీజ్ చేస్తాం. ఇదే చివరి అవకాశం అంటూ హెచ్చరించారు. స్థానిక కారంపూడి రోడ్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం మీదుగా మాచర్ల రోడ్డు వివిఎస్ వరకు పొగాకు ఉత్పత్తుల షాపులను పరిశీలించి జరిమానా విధించారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు గురజాల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని డిఎస్పి జగదీష్ తెలిపారు. సీఐ ఆవుల భాస్కర రావు, ఎస్ఐ అనంతకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు వెలగపూడిలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం

- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - తుళ్లూరు : ఈ నెల 11వ తేది తుళ్ళూరు మండలం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో "ప్రపంచ జనాభా దినోత్సవ" సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపధ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజతో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి సభా స్థలి ఏర్పాట్లు, బారీ కెటింగ్, వాహనాల పార్కింగ్, సీటింగ్, తాగు నీరు, పారిశుద్ధ్య పనులు తదితర నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, సిపిఓ శేషశ్రీ, డిపిఓ నాగ సాయి కుమార్ , పీడీ డ్వామా శంకర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.శ్రావణ్ బాబు, డిఎస్పీ మురళి కృష్ణ, యంపీడీఓ శిల్ప , తుళ్లూరు మండల తహశీల్దార్ సుజాత అధికారులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో బ్రెయిన్‌డెడ్ వ్యక్తి అవయవాల దానం

విశాలాంధ్ర - మంగళగిరి: ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా నిడమర్రు నివాసి 63 సంవత్సరాలు . మండేపూడి శేషరత్నం ఈనెల 1వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడింది. గాయపడిన శేషరత్నమును మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ చేర్చారు. 8వ తేదీన ఆమెకు బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు నిర్ధారించారు.కుటుంబ సభ్యుల సమ్మతితో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవన్ దాన్ సన్నిహిత సమన్వయంతో, అవయవ పునరుద్ధరణ ప్రక్రియను వెంటనే మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. కాలేయం, రెండు మూత్రపిండాలు, కళ్ళను మార్పిడి కోసం కేటాయించారు. ఎయిమ్స్ మంగళగిరిలో రెండవ కాడవెరిక్ కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించింది. మరొక కిడ్నీని, చిన్న అవుటపల్లి, విజయవాడలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు, కాలేయాన్ని తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్‌కు, కార్నియాలను (కళ్ళను) విజయవాడలోని ఎల్.వి ప్రసాద్ ఐబ్యాంక్‌కు తరలించారు. అన్ని అవయవ పునరుద్ధరణ, మార్పిడి విధానాలు జాతీయ వైద్య, నియంత్రణ, నైతిక ప్రమాణాలకు కట్టుబడి జరిగాయి.

సిగరెట్ షాపుల తనిఖీ చేసిన సీఐ

విశాలాంధ్ర-పెదనందిపాడు: ప్రత్తిపాడు సిఐ శ్రీనివాసరావు బుధవారం పెదనందిపాడులోని సిగరెట్ షాపులలో తనిఖీలు నిర్వహించి గంజాయి, తదితర మత్తు పదార్థాలు అమ్మకాలు జరపరాదని షాపుల యజమానులను హెచ్చరించారు. పాఠశాలలకు దగ్గరలో ఉన్న షాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో ఎటువంటి చట్టవిరుద్ధమైన పదార్థాలు లభ్యం కాలేదని ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఈ తనిఖీలలో స్థానిక ఎస్సై మధు పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

వీవీఐటి విశ్వవిద్యాలయంలో ఎపిక్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-పెదకాకాని: అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక పర్ద్యూ యూనివర్శిటీ నందు ప్రారంభించిన "ఎపిక్స్" కార్యక్రమాన్ని వివిఐటి విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఎపిక్స్ కార్యక్రమంలో భాగంగా పర్ద్యూ యూనివర్శిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. విలియమ్ వోక్స్ వివిఐటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులు, ఆధ్యాపకులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సంధర్భంగా కమ్యునిటీ సర్వీసెస్ ప్రోగ్రామ్ లో భాగంగా వివిఐటి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను విద్యార్థులు వివరించారు. ఇంజనీరింగ్ విదార్థుల ప్రతిభను ప్రపంచ వ్యాప్తంగా కమ్యునిటీలలో మంచికోసం వినియోగించేలా ఈ కార్యక్రమం రూపొందించబడినదని తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ డా.విలియమ్ వోక్స్ మాట్లడుతూ సాంకేతిక వినియోగం ద్వారా ప్రపంచ సవాళ్లు అధిగమించేలా విద్యార్థులలో నైపుణ్యాలను పెం పొందించడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశంఅన్నారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 10 విద్యాలయాలు ఎంపిక కాగా వివిఐటి విశ్వవిద్యా లయం ఒకటి కావడం విశేషం అని తెలిపారు. విద్యార్థులలో సేవాగుణం, మంచిని పెంచే "ఎపి క్స్" కార్యక్రమంలో భాగమైన విలియమ్ వోక్సు వివిఐటి చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ అభినందించారు. వైస్ చాన్సలర్ ప్రొ. కొడాలి రాంబాబు, వివిఐటి ప్రిన్సిపల్ డా. వై. మల్లికార్జున రెడ్డి. అకడమిక్ డీన్ గిరిబాబు, సిఎస్పీ సంధానకర్త డా. ఐ.ఎల్.జె భక్తసింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

CHILAKALURIPET MUNICIPALITY

ROC.No : 370/Works/2022/E1 Date : 09-07-2025

E-Procurement Notice

1. Number of Works 1 (Recall)
2. Estimate Contract Value : Rs. 98,73,980/-
3. Name of Work : Construction of Modern Fish Market near Clock Tower center in Chilakaluripet Municipality
4. Bid Document Downloading Starting Date : 09-07-2025 11.00 AM
5. Last date and time for receipt of Bids : 23-07-2025 4.00 PM
6. Opening date and time : 23-07-2025 4.30 PM
7. Name and Address of the Office : Sri.P.Srihari Babu, Commissioner, Chilakaluripet Municipality Ph : 08647- 253994. 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner
Chilakaluripet Municipality

NOTICE

IN THE COURT OF THE PRL.DIST.JUDGE : GUNTUR
I.A.No.240/2025 in
I.A.No.1152/2025 in A.S.No. /2025

Between:
Sanam Rambabu .... Petitioner/ Appellant
And
Sanam Venkata Krishna Rao& Others ... Respondents

To,
R-12: Thommuri Srinivasa Reddy, S/o.Konda Reddy, R/o.Door No.25-17-20, 7th lane Srinivasa Rao pet, Guntur.

ఈ నెంబరు పిటీషనరు అప్పీలు దాఖలు చేసుకొనుటకు గాను ఆలస్యం అగుటవలన ఐ.ఎ.నెం **240/2025**ను, మరియు స్టే ఆర్డర్ కొరకు పిటీషను ఐ.ఎ.నెం.**1152/2025** దాఖలు చేసి మీకు (R-12) పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీకు అవి ముట్టకపోవుట వలన శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది.23-07-2025**కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉదయం **10-30** ని.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై సదరు పిటీషనులలో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు పిటీషన్‌లు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది : 23-07-2025

యమ్.యస్.పి.వి. రమణమూర్తి
పిటీషనరు/ అప్పీలెంటు తరపు అడ్వకేట్, గుంటూరు

NOTICE

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: GURAZALA
I.P No: 8 / 2020

BETWEEN :
Konakandla Malleswara Rao@ Kasi Rama Rao and another .....Petitioners
And
Yekkala Mohan Rao & Others ...Respondents

To,
R-101:Konakandla Purnaiah, S/o. Narasaiah, R/o.Door No.12-231/4, Nethaji Nagar, Piduguralla, Guntur Dist.
R-102:Yakkala Manoj,S/o.Anka Rao, R/o. Door No.11-95,Near Kanyaka Parameswari Temple, Piduguralla, Guntur Dist.
R-103:Yakkala Srinivasa Rao, S/o. Suryanarayana, R/o.Door No.11-65, Janapadu Road, Piduguralla, Guntur Dist.
R-104:Kakaparthy Rajesh,S/o.Mohan Jain, R/o. Sh.No.12, Rajendra Jewelers, Jaihind Complex, Vijayawada.
R-105:Yerramsetty Mukesh, S/o.Prabhu, R/o.Shop No.7, Jain Jewelers, Jaihind Complex, Vijayawada.
R-107:Gella Sambesiva Rao, S/o.Pulla Rao, R/o.Door No.10-90/1, Readymade Shop, Near Ravella Hotel, Main Road, Piduguralla, Guntur Dist.
R-108:Chidilla Guravaiah, S/o.Rama Rao, R/o.Door No.15-155 Namilireddy Nagar, Main Road, Piduguralla, Guntur Dist.
R-109:Pisala Mutharao, S/o.Ranga Rao, R/o.Door No.15-157. Janapadu Road, near TS Reddy College, Piduguralla, Guntur Dist.
R-110:Mittapalli Venkata Narayana, S/o. Satya Murthy, R/o.Door No.5-44, Janapadu Road, Piduguralla, Guntur Dist.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చేయుమని దాఖలు చేసిన పిటీషనులో రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్ట నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీ కోర్టు వారు **ది.30-07-2025**కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.**10-30**ని.లకు పై కోర్టు వారి యెదుట మీరుహాజరై మీకుగల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది.30-07-2025

G. GNANESWAR, B. GNANA SUNDARY,
Advocates for Petitioners, Gurazala

సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

హక్కులను కాపాడుకునేందుకే కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - దాచేపల్లి : పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకే దేశంలో కార్మికులంతా రోడ్డెక్కి సమ్మె బాట పట్టినట్లు సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో దాచేపల్లిలో ప్రదర్శన చేశారు. నారాయణపురంలోని పార్టీ కార్యాలయం నుంచి బయలు దేరిన ప్రదర్శన కేసానపల్లి అడ్డ రోడ్డు వరకు సాగింది. అక్కడ నిర్వహించిన సభలో షేక్ హుస్సేన్ మాట్లాడుతూ కార్మికుల పరిష్కారం కోసం ఉద్యోగ, కార్మిక వర్గాలు ఈ పోరుబాట పట్టినట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నట్లు ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి కార్మిక సంక్షేమ చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు మాట్లాడుతూ 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకొని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సీఐటీయూ నాయకుడు అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, రైతు సంఘం పల్నాడు జిల్లా నాయకుడు కోలా నవజ్యోతి, ఆశా కార్యకర్తల సంఘ రాష్ట్ర కార్యదర్శి శాంతి, సీపీఐ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి తదితరులు మాట్లాడారు. నాయకులు ఎడ్ల భాస్కర్, మురికిపూడి సర్వయ్య, ఆనందరావు, కోటేశ్వరరావు, రామయ్యతో పాటు కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ, ఆటో కార్మికులు సమ్మె

విశాలాంధ్ర - పెదకాకాని : పెదకాకాని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ, ఆటో కార్మికులు సమ్మె కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కేతినేని అగస్టీన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫుప్పాల సత్యనారాయణ, జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేలా ఉన్నాయని, నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి పెండింగ్లో ఉన్న 46000 క్లైములకు నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సార్వత్రిక సమ్మెలో పాటిబండ్ల దేవిడ్ రాజు సిపిఐ గ్రామ కార్యదర్శి, సొలస వెంకటేశ్వరరావు, రామిశెట్టి శ్రీను, ఒగ్గు కోటేశ్వరరావు ఈశ్వరరావు నరసింహారెడ్డి డి దేవదాస్ ఎన్ సత్యనారాయణ దేవదాసు పున్నారావు వెంకటేశ్వరరావు జె శ్రీనివాసరావు కట్టిబోయిన శ్రీనివాసరావు ఉమా శ్రీకాంత్ విజయలక్ష్మి, దేవిక పాల్గొన్నారు.

క్రోసూరులో నిరసనలు

విశాలాంధ్ర - క్రోసూరు : మండల కేంద్రమైన క్రోసూరులో బుధవారం కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి, ఏఐటీయూసీ నాయకులు పోతుగంటి నాగేశ్వరరావు, కార్మికులు అమరావతి బస్ పాయింట్ సెంటర్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హమాలీలు నాయకులు ఏడుకొండలు నాగేశ్వరరావు రవి సిపిఐ నాయకులు యాదగిరి కాళిదాసు నాగరాజు అంకారావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యమబాటకు సమాయత్తం కావాలి

విశాలాంధ్ర-అచ్చంపేట: జాతీయ సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అచ్చంపేట ప్రధాన రహదారిలో వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు నిరసన తెలియజేశారు. నియోజకవర్గ ఏఐటీ యూసీ నాయకులు బందారు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ మండల సిపిఐ కార్యదర్శి షేక్ మస్తాన్ బుజ్జి, సిఐటీయు నాయకుల వెంకటేశ్వరరావు ల మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాలరాసే కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మిక సంఘాలు సమైక్యంగా ఉద్యమబాట చేపట్టి కేంద్రపాలక విధానాన్ని కళ్ళు తెరిపించేందుకు సమయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పట్టణ సిపిఐ కార్యదర్శి సంపంగి ఏడుకొండలు, ఏళ్ళ మధు, మాదిపాడు సిపిఐ కార్యదర్శి షేక్ సుభాని, ఎస్కే మౌలాలి, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుకొండలో సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - వినుకొండ : కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతంగా నిర్వహించబడిందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. వినుకొండ పట్టణంలో బుధవారం జరిగిన జాతీయ సార్వత్రిక సమ్మె సందర్భంగా వినుకొండలో ఉదయం ఆరు గంటల నుండి మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు నిర్వహించిన ర్యాలీలోను అనంతరం శివయ్య స్తూపం సెంటర్లో జరిగిన సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్మికుల శ్రమ దోపిడీ చేసే10 గంటల పని దినాన్ని ఎత్తివేయాలని, 8 గంటల పని దినాలను అమలు చేయాలని, మున్సిపల్ ఇంజనీరింగ్, గ్రామీణ పారిశుద్ధ్య కార్మికులకు స్కిల్డ్ అన్ స్కిల్డ్ వేతనాలు వెంటనే చెల్లించాలని,కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 32 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు డిఏ బకాయిలు, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, అంగన్వాడీలకు ఆశా వర్కర్లకు ప్రభుత్వ స్కీం వర్కర్లకు వేతనాలను వెంటనే పెంచాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ స్కీములను కాంట్రాక్ట్ వర్కర్లకు అమలు చేయాలని, పనిభారాలను తగ్గించాలని. ప్రభుత్వరంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలని దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మె నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై దేశంలోని ప్రజానీకం తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. 2020లో కేంద్ర కార్మిక రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతుల పై తెచ్చిన మూడు నల్ల చట్టా లను రద్దు చేసుకునే వరకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధత చేయాలని దేశ ప్రజలకు రైతులకు వ్రాత పూర్వక హామీ ఇచ్చిన ప్రధానమంత్రి మాట తప్పి ఇచ్చిన హామీ లను అమలు చేయకపోతే దేశ ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ఆయన ప్రశ్నించారు. మేము అధి కారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోము అని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 15,500 కోట్ల రూపాయల కరెంటు చార్జీల భారాలు ప్రజలపై మోపిందన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవల పూడి రాము తదితరులు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ ఒప్పందాలను, స్మార్ట్ మీటర్ ఒప్పందాలను అదానీతో చేసుకుంటే వామ పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయని ఆనాడు టిడిపి కూడా వ్యతిరేకించిందని ఈనాడు అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదే జగన్మోహన్ రెడ్డి అదాని కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయ పూనుకోవడం దారుణమన్నారు. ఈ విధంగా దేశంలో ప్రజలపై అన్ని రకాలుగా పెను భారాలు మోపుతూ కార్మికులపై రైతులపై ప్రజల జీవితాలపై పెను భారాలు మోపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై బుధవారం జరిగిన సమ్మె ఒక హెచ్చరికగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవల పూడి రాము, రాయబారం వందనం, షేక్ కొండ్రముట్ల చిన్న సుభాని, కె.మల్లికార్జునరావు, షేక్ మస్తాన్, సోడాల సాంబయ్య, మున్సిపల్ కార్మిక నాయకులు సంపెంగుల అబ్రహం రాజు, పచ్చి గొర్ల ఏసు, కంచర్ల కోటేశ్వరరావు, సాయిబాబు, రాచపూడి ఏసు పాదం, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక నాయకులు రావెళ్ళ శ్రీనివాసరావు, షేక్ నాగూర్, పెద్ద స్వామి మురికిపూడి నాసరయ్య షేక్ ఆసియన్ బాబు రామకృష్ణ రాముడు లక్ష్మణుడు వెంకట్రావు, సంపెంగుల మోషే, కవలకుంట గురుమూర్తి, ఇల్లా లక్ష్మయ్య, పల్లె యేసేపు, నిదానం బుజ్జి, తిప్పి శెట్టి కోటేశ్వరరావు, లింగాల శ్రీను, నారాయణరెడ్డి, రమణారెడ్డి, మంద ఇశ్రాయేలు బూదాల నాగరాణి, కావలకుంట మోహిని, దాసరి లలితమ్మ, కుమారి, మల్లవరపు మరియమ్మ, అచ్చుకట్లు మరియమ్మ, కొండమ్మ, గురమ్మ, మరిబాబు, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

విజయవంతంగా కార్మిక సమ్మె

విశాలాంధ్ర-సత్తెనపల్లి: దేశవ్యాప్త కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మెలో భాగంగా బుధవారం ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం, సంక్షేమ సౌకర్యాలు అమలు చేయాలని, సిపియస్ రద్దు, ఉద్యోగ రక్షణ, ఆరోగ్య భద్రత, పనిగంటలు నియంత్రణ, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ తదితర అంశాలతో పాటు ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ లకు దోచి పెట్టే విధానాలను నిరసిస్తూ కార్మికులు అమరావతి బస్ పాయింట్ సెంటర్ లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పల్నాడు జిల్లా ఏఐటీయూసీ నేత, కంబాల శ్రీనివాస్, సత్తెనపల్లి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు, న్యాయవాది, నరిసేటి వేణుగోపాల్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో

విశాలాంధ్ర - తాడికొండ : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని వామపక్ష పార్టీలు విమర్శించాయి. సిపిఐ,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాడికొండలో బుధవారం సమ్మె నిర్వహించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మిక వర్గాన్ని విస్మరిస్తున్నారని మండిపడ్డారు. పని గంటలు పెంచడానికి తప్పుపట్టారు. ప్రభుత్వాలు తమ నిర్ణయాలను మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, బండి సాంబయ్య సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్‌రావు, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, ఇమ్మడి రామారావు, కే .జగన్, నూతక్కి వీరయ్య, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-పొన్నూరు: జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బుధవారం పొన్నూరు ఏఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమ్మె కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంటూరు ఏడుకొండలు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఫుప్పాల సత్యనారాయణ, పొన్నూరు నియోజకవర్గ ఏఐటియుసి అధ్యక్షులు ఆరేటి రామారావు పాల్గొని మాట్లాడారు. మిక్కిలి జాన్, గుమ్మడి రోశయ్య, శివాజీ, రంగా, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు,కోటి బావయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించాలి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 కార్మిక కోడ్స్ ను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధి గుండా సాగిన ప్రదర్శన స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరింది. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జరిగిన నిరసన ప్రదర్శనలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేశారు. ప్రస్తుతం అమలవుతున్న కార్మిక చట్టాన్ని తొలగించి వాటి స్థానంలో 4 కార్మిక కోడ్స్ ప్రవేశపెట్టిన మోదీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి తెలిపారు. కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రదర్శనలో ఏఐటియుసి, సిఐటియు నాయకులు అక్కినపల్లి బాలయ్య, యల్లారావు, ఏ శ్రీనివాసరావు, షేక్ బాబు, ఎస్ వెంకటకృష్ణ, డి శాంతమని, మొగిలి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం కోసం ఆయుర్వేద ఆహారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సరైన చర్మ ఆరోగ్యాన్ని, లోపల నుండి మొత్తం శ్రేయస్సును అందించడానికి సరళమైన సహజ నివారణలను ఆశ్రయించాలని ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ మధుమితకృష్ణన్ సిఫార్సు చేస్తున్నారు. బాదం, హెర్బల్ టీలు, పసుపు వంటి సహజ ఆహారాలను ఆహారంలో చేర్చడంతో పాటుగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంపై దృష్టి పెట్టాలని, బుద్ధిపూర్వక ఆహార ఎంపికలు చేసుకోవాలని ఆమె సిఫార్సు చేస్తున్నారు. "శుభ్రమైన ఆహారం వాత, పిత్త, కఫాలు అనే మూడు దోషాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుందని ఆయుర్వేదం సూచిస్తుంది. బాదం వంటి పోషకమైన ఆహారాలను చేర్చండి. హెర్బల్ టీలను జోడించడానికి ప్రయత్నించండి. కాలానుగుణ పండ్లు, కూరగాయలను జోడించండి. ఆకుకూరలు తప్పనిసరిగా తీసుకోవాలి. చర్మఆరోగ్యానికి సుగంధ ద్రవ్యాలను ప్రయత్నించండి. ఆరోగ్యకరమైన కొవ్వుల కోసం నెయ్యిని జోడించాలి" అని డాక్టర్ కృష్ణన్ పేర్కొన్నారు.

అత్యంత సన్నని, తేలికైన, అత్యంత మన్నికైన ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ఆవిష్కరించనున్న సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దక్షిణ కొరియా టెక్ దిగ్గజం సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ ఈ నెల 9న న్యూయార్క్‌లోని బ్రూక్లిన్‌లో తమ తాజా ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సిద్ధమైంది. సామ్‌సంగ్ దాని సంస్కృతి, సృజనాత్మకత, సహకారానికి ప్రసిద్ధి చెందిన ప్రదేశంలో గెలాక్సీ పోర్ట్‌ఫోలియోకు తాజా, గొప్ప జోడింపులను చేయటం సముచితం. ఇప్పుడు ఏడవ తరంలో ఉన్న తమ రాబోయే ఫోల్డబుల్‌లు అన్నింటికంటే సన్ననివి, తేలికైనవి, అత్యంత మన్నికైనవిగా ఉంటాయని కంపెనీ సూచాయగా వెల్లడించింది. ఈ వారం చివర్లో బ్రూక్లిన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగనున్న కార్యక్రమంలో కంపెనీ డివైస్ ఎక్స్‌పీరియన్స్ డివిజన్ యాక్టింగ్ హెడ్ టీఎం రోహ్ వేదికపైకి వచ్చినప్పుడు, సామ్‌సంగ్ ప్రస్తావించనున్న కీలక అంశాలు ఇవే. తమ ఇంజనీర్లు , డిజైనర్లు గెలాక్సీ జెడ్ సిరీస్‌లోని ప్రతితరాన్ని మునుపటి కంటేసన్నగా, తేలికగా, మన్నికగాఉండేలా మెరుగుపరుస్తున్నారని కంపెనీ ఇటీవల తెలిపింది.

కూచిపూడి నర్తకి సౌమ్యకు ఘన సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళా వేదికపై తాతల నుంచి వస్తున్న కూచిపూడి నాట్య వారసత్వపు సంపదని పరిరక్షించుకుంటూ భవిష్యత్తరానికి తండ్రి భాగవతుల వేంకట రామశర్మ ప్రోత్సాహంతో అందిస్తున్న కూచిపూడి నాట్యాచారిణి భాగవ తుల సౌమ్యకు ఘన సత్కారం జరిగింది. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షిం చారు. వేదికపై అతిథులుగా గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, డేవిడ్ రాజు, బివి వీరభద్రరావు, జోషి, కమ్ముల రవి శేషు కుమార్, ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ ఆమె నాట్య రంగానికి చేస్తున్న సేవలను శ్లాఘిస్తూ ప్రసంగించి దుశ్శాలువలతో సత్కరించారు. సౌమ్య శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు రమణీయంగా సాగాయి. అదే వేదికపై జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను సమ్మోహనపరిచింది. బి కామేశ్వరి, నాగమణి, రమ్ జాబి, డేవిడ్ రాజు, శేషగిరిరావు, జోషి తదితరులు పలు చిత్రాలలోని పాటలను హృద్యంగా పాడి వినిపించారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం : సువర్చల



విశాలాంధ్ర-బంటుమిల్లి : ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే సువ ర్చల అన్నారు. మండల పరిదిలోని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోఉన్న సాతులూరు గ్రామంలో వైద్యాధికారి కే సువర్చల పర్యవేక్షణలో బుధవారం అసంక్రమిత వ్యాధుల సర్వే చేశారు. మచిలీ పట్నం మెడికల్ కాలేజీ నుండి డాక్టర్ కే. యం. సుస్మిత అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ మోక్షానంద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు నర్సింగ్ స్టూడెంట్స్ కలిసి సాతు లూరు గ్రామంలో ప్రతి ఇంటిని దర్శించి ఆ ఇంటిలో కుటుంబ సభ్యులకు అసంక్ర మిత వ్యాధులైన బిపి, డయాబెటిస్ వంటి వ్యాధులకు పరీక్షలు చేయడం,ఎత్తు బరువు చూసి తగు సూచనలు ఇవ్వడం. కార్యక్రమ ంలో సాతులూరు గ్రామ సర్పంచి బాలస్వామి,విజయ్ కుమార్,సూపర్వైజర్ ఎం ఏసుదాసు, వైద్యసిబ్బంది గాయత్రి, రంగ పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజారావు ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగుల క్రీడాకారులకు అండగా : ఎంపీ కేశినేని శివనాథ్

- దివ్యాంగుల స్వర్ణాంధ్ర క్రికెట్ కప్ - 2025 పోస్టర్ ఆవిష్కరించిన ఏసీఏ అధ్యక్షుడు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: దివ్యాంగుల క్రికెట్ క్రీడాకారుల అభివృద్ధి కోసం ఏసీఏ అన్ని విధాలుగా ప్రోత్సాహించటంతో పాటు అండగా నిలబడుతుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కొరకు నిర్వహించనున్న స్వర్ణాంధ్ర ఇంటర్ డిస్ట్రిక్ జోనల్ ఇన్ క్లూజివ్ క్రికెట్ కప్ -2025 పోస్టర్ ను , ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ డిఫరెంట్లీ ఎబెల్డ్ క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లవల్లి సూర్యనారాయణతో కలిసి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ డిఫరెంట్లీ ఎబెల్డ్ క్రికెట్ కమిటీ దివ్యాంగుల క్రికెట్ క్రీడాకారులకు నిర్వహించే స్వర్ణాంధ్ర ఇంటర్ డిస్ట్రిక్ జోనల్ ఇన్ క్లూజివ్ క్రికెట్ కప్-2025 టోర్నమెంట్‌ను జోన్‌ల వారీగా ఆగస్టు నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్‌కి డిఫరెంట్లీ ఎబెల్డ్ క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లవల్లి సూర్యనారాయణ వివరించారు. గుంటూరు లో జరిగే సెంట్రల్ జోన్ టోర్నమెంట్ ఆగస్టు 8వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు, శ్రీకాకుళంలో జరిగే నార్త్ జోన్ టోర్నమెంట్ ఆగస్టు 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు, అనంతపుర్ లో జరిగే సౌత్ జోన్ టోర్నమెంట్ సెప్టెంబర్ 5వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు జరుగుతాయని. చివరగా విజయ వాడలో స్వర్ణాంధ్ర ఇంటర్ డిస్ట్రిక్ జోనల్ ఇన్ క్లూజివ్ క్రికెట్ కప్-2025 టోర్నమెంట్ జరుగు తుందని సూర్యనారాయణ ఎంపీ కేశినేని శివనాథ్‌కి తెలిపారు. డిఫరెంట్లీ ఎబెల్డ్ క్రికెట్ కౌన్సిల్ సభ్యుడు కొండా సత్యవరప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ టెన్నిస్ పోలాండ్ కప్‌లో అనూషకు కాంస్య పతకం

-18వ పోలాండ్ కప్ అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : పోలాండ్ లోని గ్రోడ్జిస్క్ మజోవిక్కిలో ఈనెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగిన 18వ పోలాండ్ కప్ అంతర్జాతీయ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్‌లో విజయవాడకు చెందిన ఎన్.అనూష కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. మహిళల డబల్స్ విభాగంలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన తనుశ్రీ, అనూషల జోడి కాంస్య పతకం కైవసం చేసుకు న్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్, అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బిల్లా నీరజ, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

పవర్ లిఫ్టింగ్-బాడీబిల్డింగ్‌లో రాణించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : విజయవాడ రైల్వే డివిజ న్‌కు చెందిన పవర్ లిఫ్టింగ్- బాడీబిల్డింగ్ స్టార్ గుత్తుల రాంబాబు బుధవారం డివిజనల్ కార్యాలయంలో ఏడిఆర్‌ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ.ఎడ్విన్‌ను మర్యాదపూర్వ కంగా కలిశారు. రాంబాబు రాజమండ్రిలో పనిచేసే ట్రాక్ మ్యాన్‌గా సాధించిన విజయాలకు డివిజన్ ఎంతో గర్విస్తోందని కొనియాడారు. 2012 నుండి రైల్వేస్‌లో సేవలందిస్తున్న ఆయన విలువైన జట్టు సభ్యుడిగా మాత్రమే కాకుండా క్రీడా ప్రపంచంలో ఒక బలీయమైన శక్తిగా కూడా ఉన్నారు. ఆయన సాధించిన అత్యుత్తమ విజయాలు,స్థిరమైన పనితీరు, క్రమశిక్షణ, అంకితభావం ఇతరులకు ప్రేరణగా పనిచేస్తున్నందుకు ఆయనను ప్రశంసించారు. అభిరుచి, పట్టుదల ట్రాక్‌లపై, వేదికపై ఎలా రాణించగలవో ఆయన ఒక నిజమైన ఉదాహరణ భారతీయ క్రీడలకు రైల్వేలకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. డివిజన్‌లో ఇంత బహుముఖ ప్రతిభ ఉన్నందుకు తాము గర్విస్తున్నాము అని ఏడిఆర్‌ఎం అన్నారు. అథ్లెట్, ఫిట్‌నెస్ ఔత్సాహికుడైన రాంబాబు రాష్ట్ర,జాతీయ స్థాయిలో 150కి పైగా పవర్‌లిఫ్టింగ్, బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొన్నారు. ఫిట్‌నెస్, బల క్రీడల పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధత డివిజన్‌కే కాకుండా ఎస్సీ రైల్వే జోన్‌కు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఆంధ్ర బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఛాంపియన్‌షిప్‌లలో బాడీ బిల్డింగ్, పవర్‌లిఫ్టింగ్ విభాగాలలో మొదటి స్థానాన్ని గెలుచుకున్నాడు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ క్రీడలు 2023లో అతను 45+ వయస్సు విభాగంలో మొదటి స్థానాన్ని పొందాడు.మొత్తం 510 కిలోల బరు వును ఎత్తాడు, వాటిలో 110 కిలోల బెంచ్ ప్రెస్, 170 కిలోల స్క్వాట్,210 కిలోల డెడ్‌లిఫ్ట్ ఉన్నాయి.అతని అసాధారణ బలం,క్రమశిక్షణకు నిదర్శనం. అతను అదే వయస్సులో బాడీబిల్డింగ్‌లో కూడా మొదటి స్థానాన్ని పొందాడు.

గుబాళించిన సినీ స్వర సుమ సౌరభం

విశాలాంధ్ర-విజయవాడ : ఎన్టీఆర్ ప్రణవి ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఆశిష్ స్టూడియోలో జరిగిన సినీ సంగీత విభావరి సినీ స్వర సుమ సౌరభన్ని గుబాళింప చేసింది. సంస్థ వ్యవస్థాపకుడు కారుమంచి రాజు నేతృత్వంలో కృష్ణ సింధు, మల్లీశ్వరి, సిరిమోక్ష, భాను సహస్ర, రమణబాబు, శర్మ, నగేష్, రాంబాబు, జయంతి చక్రవర్తి, రాయరాజు, గోవిందు, హనుమంతరావు తదితరులు పలు చిత్రాలలోని పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు.

బీమా చట్టాల సవరణ బిల్లును ఉపసంహరించాలి

-ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం తగదు !

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ డిమాండ్ చేశారు.ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో గవర్నర్ పేటలో ఉన్న ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన సమ్మె కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. ఎల్‌ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్ర మం మరోమారు చేపట్టనున్నదని, దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఎటు వంటి ప్రయోజనం లేదని అన్నారు.బీమా ప్రీమియంలపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలన్నారు.ఒక పక్క ఎల్‌ఐసి లో ఎక్కువగా కొనసా గుతున్న రిటర్మెంట్‌ల కారణంగా,మరో పక్క అనేక సంవత్సరాలుగా క్లాస్-3,4 తరగతుల సిబ్బందికి సంబంధించిన రిక్రూట్మెంట్ లేకపోవడం వలన సంస్థలో పని భారం బాగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.యు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. అజయ్ కుమార్ మాట్లాడుతూ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ బీమా, బ్యాంకింగ్ రంగాలను బలోపేతం చేయాలని, ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్.డి. ఐ ప్రతిపాదనను ఉపసంహరిం చాలని డిమాండు చేశారు. ఎల్.ఐ.సి.లో తక్షణమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. సమ్మెకు సంఘీ భావంగా విచ్చేసిన ఎల్‌ఐసి పెన్షనర్స్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు పి.కృష్ణ,ఎల్‌ఐసి రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ఎం.ఎన్. పాత్రుడు, ఎన్.గోపాలకృష్ణ, సిహెచ్.ఎం.వి.ప్రసాద్ ఎల్‌ఐసి ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు, సలీం మాట్లాడారు. ఈ సమ్మెలో యూనియన్ నేతలు ఎన్.ఎం.కె.ప్రసాద్, ఇ.వి.తులసీరావు, శ్రీనివాస కుమార్, జగన్, కృష్ణప్రసాద్, సాయిప్రసాద్, నాగమణి, గోవర్ధన్ పాల్గొన్నారు.

నాన్ లేఅవుట్లలో స్థలాలు కొంటే అనుమతులు లభించవు

విశాలాంధ్ర-ఉయ్యూరు : అనుమతులు లేని లేఅవుట్లలో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసి అవస్థలు పడవద్దని మ ండల తహసీల్దార్ ఎం. సురేశ్కుమార్ హెచ్చరించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సొంతి ఇంటి కల నెరవేర్చుకునేందుకు తక్కువధరలో లభ్యమవుతుంద న్న ఉద్దేశంతో అక్రమంగా అనుమతి లేకుండా వేసిన లేఅవుట్లలో ఇండ్ల స్థలాలు కొను గోలు చేస్తున్నారన్నారు. అనుమతి లేకుండా వేసిన లే అవుట్లలో ఇంటి స్థలం కొంటే అ ందులో ఇల్లు నిర్మించుకునేందుకు ఇంటి ప్లాను మంజూరు కాదని, బ్యాంకుల నుండి రుణం లభించదన్నారు. నాన్ లేఅవుట్లో ఇంటి స్థలము రెగ్యులర్ చేయించుకోవాలంటే ఫెనాలిటీతో ప్రభుత్వానికి ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఇంటి స్థలము కొనుగోలు చేసేముందు సీఆర్డీఏ అప్రూవల్ ప్లాన్ ఉందో లేదో తప్పని సరిగా తెలుసుకుని ఆలే అవుట్ నంబరు ఆన్‌లైన్ చెక్ చేసుకున్న తరువాతే కొనుగోలు చేయాలని సూ చించారు.

ఉయ్యూరు ఏఎంసీ చైర్మన్‌గా కొండా ప్రవీణ్

విశాలాంధ్ర-ఉయ్యూరు : ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది. పెన మలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గౌరవ అధ్యక్షుడు, గండిగుంట ఆనందపురంకు చెం దిన కొండా ప్రవీణ్ చైర్మన్, జరుగు ఆదినారాయణ వైస్ చైర్మన్గా నియమితులు కాగా సభ్యులుగా బాణావతు రాఘవేంద్రరావు, భీమడోలు జయరాజు, దోనేపూడి శివాజీ, దూసర సముద్రవేణి, గిరిడి వెంకటేశ్వరరావు, గొరిపర్తి లక్ష్మీదేవి, గుత్తికంటి సౌజన్య, మ ర్రెడ్డి సుజాత, షేక్ జలీల్, తాడిపర్తి కుమారి, కూనపరెడ్డి తేజస్వి, పామర్తి శ్రీనివాస రావు నియమితులయ్యారు.

కొనసాగుతున్న ఇంటింటికి సుపరిపాలన

విశాలాంధ్ర - గుడివాడ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణంలోని 26,27 వార్డుల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, ఆరు లక్షల మందికి ఉద్యోగాలొచ్చే అవకాశం ఉందనీ పేర్కొ న్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పిన్నమనేని బాబ్జీ, లింగం ప్రసాద్, తెలుగు యువత, తెలుగు మహిళ, పార్టీ అనుబంధం విభాగాల నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి అడపా బాబ్జీ : వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-గుడివాడ : నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడుతూ తప్పును తప్పుగా మాట్లాడే అడపా వెంకటరమణ(బాబ్జీ) లాంటి మంచి వ్యక్తులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారన్నారని వైసిపి నాయకులు అన్నారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్ లోని వైసిపి కార్యాలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి 57వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చే వ్యక్తుల్లో బాబ్జీ ఒకరన్నారు. ఈ కార్యక్రమాలలో నందివాడ ఎంపిపి పేయ్యల ఆదా, యువజన విభాగపు అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి నారాయణరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా, పట్టణ అధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్, రేమల్లి నీలాకాంత్(పసి), స్టేడియం కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, వైసిపి నాయకులు అద్దేపల్లి పురుషోత్తం, జోతుల సత్యవేణి, అడపా పండు, శేఖర్, తోట శివాజీ, సాయి, బాబ్జి అభిమానులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-నందిగామ: కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 10, 13 వార్డులలో స్థానిక నేతలతో కలిసి ఆమె సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణాభివృద్ధి ధ్యేయంగా శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు కోటని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు జరిగిన అభివృద్ధి అందించిన సంక్షేమం గురించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముద్రించిన కరపత్రాలను ఆమె పంపిణీ చేశారు. ప్రజల నుండి ప్రజలతో మమేకమై పరిపాలన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందని యెడల పట్టణ పరిధిలోని ఎటువంటి సమస్యలకైనా ఉదయం 9 నుండి రాత్రి ఆరు గంటల వరకు డైల్ యువర్ చైర్మన్ ద్వారా తనను సంప్రదించవచ్చని తెలి పారు. షేక్ కాజా, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గద్దె రమేష్,గద్దె నరసింహ రావు, దాసరి సత్యం, బూత్ కన్వీనర్లు రాటకొండ రమణ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీలుగా నిలపాలి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-పెడన: వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామ పంచా యతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపి డిఒఅరుణకుమారి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనంలో ఎంపీడీవో అరుణకుమారి ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో ఎం నాగిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ పురోగతి సూచికపై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, ఎఎన్‌ఎమ్ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2023-2024 సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారు అన్ని గ్రామ పంచా యతీల్లో సాధించిన పురోగతిపై ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు.

మండల స్థాయి సిబ్బందికి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యచరణ ప్రణాళిక 2025 - 26 సంబంధించి కెపాసిటీ బిల్డింగ్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాని మండల పరిషత్ అధ్యక్షులు గద్దే పుష్ప రాణి, ఎంపిడివో విష్ణుప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి నరసింహులు, తహసిల్దార్ టి.కిరణ్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్‌లు పాల్గొన్నారు.

రాగాల పల్లకిలో చిత్ర గీతాల విభావరి

విశాలాంధ్ర-విజయవాడకల్చరల్ : భానుశ్రీ మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఏదో ఒక రాగం పిలిచింది వేళ పేరిట 12 గంటల పాటు జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను రాగాల పల్లకిలో విహరింప చేసింది. ఆదివారం ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు 12 గంటల పాటు జరిగిన చిత్ర గీతాల గానం ఎస్ పి బాలసుబ్రమణ్యం, చిత్ర పాడిన పాటలతో జరిగింది. గాయని గాయకులు భానుశ్రీ, సయ్యద్ అలీ పాడుతూ పర్యవేక్షణ చేశారు. వేదికపై ప్రముఖ గాయని గాయకులు రసూల్ బాబు, శైలజ, సూర్య, విక్కీ కృష్ణదాస్, విజ్జు సోనీ, సాయి ప్రసాద్, నందూరి వెంకటేశ్వరరావు, అలీషా, ఎం సుధాకర్, మీనాక్షి తదితరులు వేదం అణువణువున నాదం, రెడ్డు రెడ్డు బుగ్గే రెడ్డు, ఏదో ఒక రాగం పిలిచింది, చేతికి గాజుల్లా, నీ నడకలు చూస్తే, పాట ఆగిందా సీటు గోవిందా, నువ్వు నా ముందుంటే వంటి ఇత్యాది పాటలను హృద్యంగా ఆలపించి సమ్మోహన పరిచారు.

త్వరలో నవోదయ విద్యాలయం

విశాలాంధ్ర-తిరువూరు: కొత్తూరు శివారులో జవ హర్ నవోదయ విద్యాలయం నిర్మాణానికి అవసరం అయ్యే స్థలం కోసం బుధ వారం పాత పోస్ట్ బేసిక్ హై స్కూల్ ఎదురుగా గా గల స్థలాన్ని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, ఆర్‌డీఓ మాధురి, శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పరిశీలించారు. అతి త్వరలో ఈ పోస్ట్ బేసిక్ హై స్కూల్ ఎదురుగా ఉన్న స్థలంలో జవహర్ నవోదయ విద్యాల యం ఏర్పాటు చేస్తామని,తద్వార తిరువూరు పట్టణంలోని ఎంతో మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పీటీ కొత్తూ రులో తిరువూరు పట్టణంలోని ఇండ్ల స్థలం లేని పేదలకు ఇండ్ల స్థలం కోసం కూడా స్థలాలను పరిశీలించారు.ఆర్‌డీఓ ఆఫీసు, ఏసీపీ ఆఫీసు, డీఎల్ డీఓ ఆఫీసులు లాంటి భవనాల నిర్మాణాలు కూడా నిర్మించడానికి కావాల్సిన స్థలా లను పోస్ట్ బేసిక్ హైస్కూల్ పరిసర ప్రాంతాలలో పరిశీలించారు. గతంలోనే ప్రపోజల్స్ పంపినట్లుగా ఆర్‌డీఓ మాధురి తెలిపారు.

పంచాయతీలు పురోగతికి సూచనలిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలం లోని గ్రామ పంచాయతీలు పురగతి సూచిక 2.0 ఆర్ జి ఎస్ ఏ వార్షిక ప్రణాళిక 2025 - 26 తయారీ కొరకు పంచాయతీ పురోగతిపై అధికారులు ఎంపీడీవో జె. విమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ అధ్యక్షతన మోపర్రు పంచాయతీ కార్యదర్శి పుల్లారావు, డిజిటల్ అసిస్టెంట్ విజయ్ కుమార్ లు మండల లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సహాయకులకు, స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణ ఇవ్వటం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో 164 సూచికలకు సంబంధించి సమాచారం సేకరించి సమర్పించవలసి ఉంటుందని దీనికిగాను గ్రామస్థాయి సిబ్బందిని, మండల స్థాయి అధికారులు సమన్వయం చేసుకొని సమాచారం పూర్తి స్థాయిలో సమర్పించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పంచా యతీరాజ్ ఏఈ రామ్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ షహనాజ్, వ్యవసాయ అధికారి ఆంజనేయ రావు, హౌసింగ్ ఏఈ పణీంద్ర, వెలుగు ఏపిఎం మహంకాళి రావు, పీహెచ్సీ డాక్టర్ శ్రావిక, డాక్టర్ దివ్య, డాక్టర్ రాజేంద్రప్రసాద్, పశు వైద్యులు డాక్టర్ వనిత, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు అరుణ్ కుమారి, ఎంఐఎస్ఆర్ఇ జీఎస్ టి ఏ రంగారావు, పంచాయతీ కార్యదర్శులు సాగర్ రాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పెడన: మండల పరిధిలోని మడక, నందమూరు గ్రామాల్లో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా మండల లోని రైతు సేవా కేంద్రం పరిధిలో గల మడక, నందమూరు గ్రామాల్లో రైతులతో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఖరీఫ్ 2025-26 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన పథకం కింద రైతులు సొంతగా పంట బీమా నమోదు చేయించుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన గ్రీవెన్స్ ఇచ్చేందుకు ఈనెల 10 వరకూ గడువు ఉన్నట్లు తెలిపారు.రైతులు కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు.

పిటిఎంకి సిద్ధమవుతున్న పాఠశాల

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ మెగాపేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కి ప్రతి పాఠశాల సన్నద్ధమవుతోంది. మండ లంలో ప్రభుత్వ పాఠశాలలు ఎనిమిది ప్రైవేటు పాఠశాలలు రెండు మెగా మీటింగ్‌కి తల్లిదండ్రులను సమీకరించుటకు పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పమిడిముక్కల పాఠశాలను ప్రధానోపాధ్యాయులు వై.దుర్గా భవాని మెగా మీటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కాలేజీ స్థలం ఆక్రమణకు గురి కాలేదు : తహసీల్దార్

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల జూనియర్ కాలేజీ వద్ద స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించారన్న దానిలో వాస్తవం లేదని తహసీల్దార్ మధుబాబు తెలిపారు ఈ మేరకు బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జూనియర్ కాలేజీకి కేటాయి ంచిన స్థలం, దాని ప్రస్తుత స్థితిపై వివరాలు వెల్లడించారు. జూనియర్ కాలేజీకి 1982లో 9.54 ఎకరాల భూమిని అప్పటి కలెక్టర్ కేటాయించారన్నారు. కానీ కాలేజీ వాళ్లు పూర్తి స్థలాన్ని వినియోగించుకోకపోవడంతో ఖాళీగా ఉన్న స్థలంలో పిచ్చి చెట్లు పెరిగి నిరుపయోగంగా మారిందని, దానిని ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి, ప్రజా ప్రయోజనానికి ఉపయోగచేందుకు దృష్టి సారించారు. వినియోగించని భూమిని ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి వాడుకునేందుకు పరిశీలిస్తున్నట్లు కళాశాల కమిటీకి అప్పటి కలెక్టర్ నోటీసు జారీ చేశారు. అభ్యంతరాలు తెలపమని కోరినప్పటికీ కాలేజీ కమిటీ స్పందించ లేదన్నారు. దీంతో 6.03 సెంట్ల భూమిని వెనక్కి తీసుకోవడం జరిగిందని, దీనిలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్మాణానికి 1.01 సెంటు, క్రీడా వికాసం కేంద్రంకు ఎకరం కేటాయించడం జరిగిందని సదరు భూమికి సర్వే నెం. 342, 892 గా ఉన్న వాటిని సబ్ డివిజన్ చేసి 2019లో 17 సెంట్లు స్థలాన్ని దారికి విభజన చేసి సబ్ డివిజన్ నంబర్లను రికార్డులలో నమోదు చేశారన్నారు. అయితే సదరు 17 సెంట్లు దారికి వదిలిన పోరంబోకు స్థలంగా ఉంది తప్ప ప్రైవేట్ వ్యక్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని ఆయన వివరించారు. కాలేజీ స్థలం ఆక్రమణకు గురైందంటూ పలు సంఘాలు, నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని దీన్ని ప్రజలు గమనించాలని తహసీల్దార్ మధుబాబు కోరారు సమావేశంలో డిటి సుధాకర్ శర్మ పాల్గొన్నారు.

శివాలయం ఛైర్మన్ బోగికి పరామర్శ

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి ద్వారకా నగర్లో గుండెకు స్టంట్ వేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక శ్రీ గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ బోగి కోటేశ్వరరావును బుధవారం రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్, ఉపాధ్యక్షుడు రేఖా సుధాకర్ గౌడ్, పలువురు దేశం తమ్ముళ్ళు కలసి పరామర్శిం చారు. కోటేశ్వరరావు త్వరగా కోలుకొని శివాలయం అభివృద్ధి, స్వామివారి సేవ కార్యక్రమంలో యధావిధిగా పాల్గొనే శక్తిని, సంపూర్ణ ఆరోగ్యాన్ని భగవంతుడు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. టీడీపీ జిల్లా పద్మశాలియ సాధికారిక సమితి కార్యదర్శి జొన్నాదుల బాలకృష్ణ, టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, టీడీపీ నాయకులు తోట కరుణ కుమార్, నల్లగొర్ల శ్రీరామకృష్ణ, శివయ్య, బీజేపీ నాయకులు మాదల వెంకటేశ్వరరావు, సీపీఎం నాయకులు కుర్రా ఏడుకొండలు కోటేశ్వరరావును పరామర్శించారు.

అన్నదాతలు పంటల బీమా పథకాలలో చేరాలి

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు అన్నదాతలకు ఆర్థిక భరోసా ఉండే భీమా పథకాలలో అందరూ చేరాలని మండల వ్యవసాయాధికారి కట్టా లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం జెట్టిపాలెం, మల్లవరంలలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో చేరే రైతులు పప్పు ధాన్యాలకు ఎకరాకి రూ. 40లు, మిర్చికి రూ.360లు, వరికి రూ.80లు, వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంలో ఎకరాకు రూ.1900ల ప్రీమియం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో భీమా సంస్థ ప్రతినిధులు కిరణ్, ఏసోబు, జగన్, మంజుల పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-రెంటచింతల: గ్రామాలలో, ప్రభుత్వ సంస్థలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపుతున్నట్లు కేంద్ర బృందం సభ్యుడు వెంకటేశ్వర్లు వెల్లడించారు. స్వచ్ఛ సరేక్షణలో భాగంగా బుధవారం రెంటచింతల అంబేడ్కర్ కాలని, ఆంజనేయమాన్యం పాఠశాలలు, ఆరోగ్య కేంద్రం, సంపద సృష్టి కేంద్రం, పంచాయతీ కార్యాలయం తనిఖీ చేశారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, చిన్నారులకు స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించేందుకు గోడలపై వేసిన చిత్రాలు చెత్త కుండీలు, పిల్లలు చేతులు కడుక్కునేందుకు చేసిన వసతులను పరిశీలించారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గృహ సముదాయాలను పరిశీలిలన

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడి వద్ద నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గృహ సముదాయాలను శాసనసభ స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్పీకర్ కు సిఆర్‌డిఎ హౌసింగ్ అండ్ బిల్డింగ్స్ (హౌసింగ్ ప్రాజెక్ట్స్) విభాగ చీఫ్ ఇంజినీర్ ఎన్ శ్రీనివాసులు,ఇతర ఇంజినీరింగ్ విభాగ అధికారులు భవనాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలు, ఇంటీ రియర్ గురించి వివరించారు.మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు శాసన మండలి, శాసనసభ సభ్యుల కోసం నిర్మిస్తున్నట్లు అధికారులు స్పీకర్ కు చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు శాసనసభాపతి సూచించారు. భవన సముదాయాల వద్ద ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను గురించి అధికారులనుఅడిగి తెలుసుకున్నారు.

పంచాయతీ పురోగతిపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-కారంపూడి: స్దానిక సంస్దలైన పంచాయతీ పురోగతిపై ఒక్కరోజు శిక్షణ తరగతులను మండలపరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో జి శ్రీనివాసరెడ్డి బుధవారం నిర్వహించారు. పురోగతి సూచికలలో 9 ప్రధాన అంశాలైన పేదరికం లేని, మెరుగైన జీవనోపాదులు కలిగిన పంచాయతీ, ఆరోగ్యకరమైన గ్రామ పంచాయతి, బాలికా స్వేచ్ఛపుర్వకమైన గ్రామ పంచాయతి, స్వయం సమృద్ది మౌళిక సదుపాయాలు కలిగిన పంచాయతి, సామాజిక న్యాయం, భద్రత కలిగిన పంచాయతి, సుపరిపాలన కలిగిన పంచాయతి, మహిళా స్వేహపూర్వక పంచాయతి అనే అంశాలపై చర్చించి ,పంచాయతీ పురోభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఈవోఆర్డి కసిన్యనాయక్, సిహెచ్‌వో మల్లయ్య, వ్యవసాయఅధికారి పంచాయతి కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సినీ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు జయంతి

విశాలాంధ్ర - వినుకొండ : గుమ్మడి కళా పీఠం వారి ఆధ్వర్యంలో రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, సినీ నటులు, కీర్తిశేషులు గుమ్మడి వెంకటేశ్వరరావు జయంతి వేడుకలను గుమ్మడి కళా పీఠం కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి కళా పీఠం ప్రధాన కార్యదర్శి దేవరపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మహామంత్రి తిమ్మరుసు, భూమికోసం, పండంటి కాపురం వంటి అనేక చిత్రాలలో తన నటనతో తెలుగు వెండితెర ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన మహానటుడని కొనియాడారు. గుమ్మడి జయంతి సందర్భంగా గుమ్మడి కళాపీఠంలోని సభ్యులు ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చుల కింద 3 వేల రూపాయలు మరియు పోస్టల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షల రూపాయలు చేయించేందుకు గుమ్మడి కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు ముందుకు వచ్చినందుకు వారిని పలువురు సీనియర్ ,వర్ధమాన కళాకారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కళాకారులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ ఎంపీడీవో షేక్ రబ్బాని ఆధ్వర్యంలో పంచాయతీ పురోగతి సూచిక పై మండల అదికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, ఏఎన్‌ఎంలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ 2023-2024 సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారు అన్ని గ్రామ పంచాయతీల్లో సాధించిన పురోగతిపై ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. అన్ని రంగాల్లో పురోగతి సాధించాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక స్థితిగతులపై వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి టిడిపి ఆర్థికసాయం

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త షేక్ సయ్యద్ మస్తాన్ గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని టిడిపి నాయకులు పంగులూరి పుల్లయ్య పరామర్శించి రూ 25 వేల ఆర్దిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సురేష్‌యాదవ్, కొండపల్లి అప్పారావు, మాదల సత్యనారాయణ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పంగులూరి లక్ష్మయ్య, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, బాలు నాయక్, నాగారపు రామకృష్ణ, నాగులునాయక్, నీళ్ల అంజయ్య, వట్టికొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.